# ఆర్టీసీ ఆదాయంలో మదనపల్లె -1 ఆదర్శం

3,4 లో

## విధి నిర్వహణలో భాగంగా బద్వేలు సబ్ జైలు తనిఖీ

వైఎస్ఆర్-అన్నమయ్య
తెలుగు జాతీయ దినపత్రిక
వార్త

## నేడు పాలేటమ్మ జాతర

చిన్నమండెం, మే 31, ప్రభాత వార్త :

మండలంలోని కలిబండ గ్రామం పొలిమేరపల్లెలో వెలసిన మహిమాన్వితురాలు పాలేటమ్మ జాతర నేడు అంగరంగ వైభవంగా జరగనున్నట్లు నిర్వాహకులు తెలిపారు. ఈ సందర్భంగా శనివారం అమ్మవారిని వివిధ పుష్పాలతో అలంకరించి సాయంత్రం గ్రామస్తులు భక్తిశ్రద్ధలతో బోనాలు పట్టి నైవేద్యం సమర్పిస్తారు. రాత్రి మొక్కుబడులు ఉన్న వారు చాందిని బండ్లు కట్టి గుడి చుట్టూ ప్రదక్షణలు చేస్తారు. బాణ సంచా పేలుళ్లు, సాంస్కృతిక కార్యక్రమాలు భక్తులను కనువిందు చేయనున్నాయి. అనంతరం జంతు బలులు, విందు భోజనాలు నిర్వహిస్తారు. ఈ జాతరకు చిన్నమండెం, పెద్దమండెం మండలాల నుండి వేలాది మంది తరలి వస్తారు.



# కడప జిల్లాలో21 మంది రౌడీ షీటర్లపై బహిష్కరణ వేటు

## నేటి నుంచి ఉమ్మడి కడప, జిల్లాలో 100 మంది నేతలకు గృహనిర్బంధం నోటీసులు

రాజంపేట అర్బన్, మే 31 ప్రభాతవార్త

కడప జిల్లా వ్యాప్తంగా 21 మంది రౌడీ షీటర్లపై బహిష్కరణ వేటు వేస్తూ జిల్లా కలెక్టర్ విజయరామరాజు ఉత్తర్వులు జారీ చేసినట్లు సమాచారం. అంతేకాకుండా శు క్రవారం రాత్రి నుంచే జిల్లా వదిలి వెళ్లిపోవాలని కలెక్టర్ ఆదేశాల మేరకు జిల్లా పోలీసులు ఆదేశాలు జారీ చేసినట్టు తెలిసింది. జిల్లావ్యాప్తంగా యాభై మంది పైబడి ముఖ్య నేతలను గృహనిర్బంధం చేస్తూ పోలీసులు ఆయా వర్గాల రిటర్నింగ్ అధికారులతో నోటీసులు జారీ చేసినట్టు తెలిసింది. కడప ,అన్నమయ్య జిల్లాలలోసుమారు 100 మందిని గృహ నిర్బంధంలో ఉండాలని ఆదేశాలు జారీ అయినట్టు సమాచారం. నోటీసులను వ్యక్తుల వారీగా పంపినట్టు తెలిసింది. ఎన్నికల సమయంలో షాడో పార్టీలు పెట్టిన నేతలందరికీ గృహనిర్బంధం చేస్తూ ఉత్తర్వులు జారీ అయినట్లు తెలిసింది. ఐదు రోజులపాటు గృహనిర్బంధం నోటీసులు జారీ అయినట్లు తెలిసింది. ఎక్కువమందికి ఈనెల 7 వరకు గృహనిబంధనలోనే ఉండాలని నోటీసులు జారీ చేశారని తెలిసింది.




బద్వేలు, మే 31 (ప్రభాతవార్త)

: సార్వత్రిక ఎన్నికలకు సంబంధించి జూన్ 4 వ తేది వెలువడే ఫలితాలో బద్వేలులోబెట్టింగులు జోరందుకున్నాయి. ఇప్పటికే కోట్ల రూపాయల పందేలు జరిగినట్లు సమాచారం. ప్రభుత్వం మాది వస్తుందంటేమాది వస్తుందని పందేలు పెట్టడమే కాకుండా ఎన్ని స్థానాలు, ఎంత మెజారిటీ వస్తుందనే దానిపై పందేలు పెట్టారు.ముఖ్యంగా కొంతమంది నాయకులు తూర్పు గోదావరి, పశ్చిమ గోదావరి జిల్లాలను అడ్డాగా చేసుకుని అక్కడినుంచి ఇక్కడపందేలు నిర్వహించేలా చేస్తున్నారు. తెలుగుదేశం తరపున రూ.2లు పెడితే వైసీపీ తరపున 1 రూపాయి పెడుతూ గెలుపోటములపై పందేలు పెడుతున్నారు. ఇప్పటికే చిన్న చిన్న కార్యకర్తలు కూడా లక్ష నుంచి 2 లక్షల వరకు పందేలు పెడుతున్నారు. 4వ తేది ఫలితాలకోసం ఉత్కంఠంగా ఎదురు చూస్తున్న పందెం రాయుళ్లకు పోలీసుల ఆంక్షలు ఎదురయ్యే అవకాశం లేకపోలేదు. కోట్ల రూపాయల పందేలు జరుగుతుంటే మాత్రం ఎలాంటి చర్యలు తీసుకోవడం లేదు.బద్వేలు పబ్లిక్‌గానే పందేలు నిర్వహించడం జరుగుతుంది. మధ్యవర్తులను అండగా చేసుకుని మెజార్టీ మరియు సీట్లపైన పిఠాపురం ఎన్నికపైన జోరుగా పందేలు సాగిస్తున్నారు. గత ఎన్నికల కంటే ఈసారి పందేలు కోట్లను దాటాయి.ఎలాంటి పరిణామాలు చోటు చేసుకుంటాయో తెలియదు గాని, పందేలు పెట్టిన వారు మాత్రం ఓటమి పాలైతే జరిగేపరిణామాలు ఎలా ఉంటాయో ఊహించలేము. బద్వేలులో శక్తికి మించి అప్పులు తెచ్చి మరీ పందేలలో పాల్గొంటున్నారు.కొంతమంది ఇంత మెజార్టీ మరియు ఇన్ని సీట్లతో గెలుస్తుందని పందేలు పెడుతుంటే మరికొంత కొన్ని నియోజకవర్గాలపైన మాత్రమే పందేలు పెడుతూ తమ అదృష్టాన్ని పరీక్షించుకుంటున్నారు. ఇంకొన్నిచోట్ల ఇన్ని వేల నుంచి ఇన్ని వేలమెజార్టీ వస్తుందని, ముఖ్యమంత్రి ఎవరవుతారనే దానిపై ఇలా రకరకాలుగా పందేలు కొనసాగిస్తున్నారు. ఏది ఏమైనప్పటికీ ఈ పందేల జోరుకు మరియు ఉత్కంఠతకు తెరపడాలంటే జూన్ 4వ తేది వరకు వేచి చూడక తప్పదు.

# కౌంటింగ్ కేంద్రంలో క్రమశిక్షణతో మెలగాలి

## కౌంటింగ్ ప్రక్రియ సజావుగా ప్రశాంతంగా జరిగేందుకు పూర్తిగా సహకరించాలి

## కౌంటింగ్ కు అన్ని ఏర్పాట్లు పటిష్టంగా పూర్తి చేస్తున్నాం

## జిల్లా కలెక్టర్ మరియు జిల్లా ఎన్నికల అధికారి యం.అభిషిక్త్ కిషోర్

రాయచోటి ప్రభాతవార్త

కౌంటింగ్ కేంద్రంలో క్రమశిక్షణతో మెలగాలి. సజావుగా ప్రశాంతంగా కౌంటింగ్ ప్రక్రియ జరిగి త్వరితగతిన ఫలితాలు వెల్లడి అయ్యేలా పూర్తిగా సహకరించాలని జిల్లా కలెక్టర్ మరియు జిల్లా ఎన్నికల అధికారి యం.అభిషిక్త్ కిషోర్ అభ్యర్థులు మరియు ఎన్నికల ఏజెంట్లకు తెలిపారు.

శుక్రవారం రాయచోటి కలెక్టరేట్ నందలి మినీ వీడియో కాన్ఫరెన్స్ హాల్లో రాజంపేట పార్లమెంట్ అభ్యర్థులు మరియు ఎన్నికల ఏజెంట్లకు కౌంటింగ్ ప్రక్రియపై శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా శ్రీ సాయి ఇంజనీరింగ్ కళాశాలలో కౌంటింగ్ నిమిత్తం చేస్తున్న ఏర్పాట్లు, కౌంటింగ్ హాల్స్ లేఅవుట్, కౌంటింగ్ ఏజెంట్ల అపాయింట్మెంట్ పద్ధతి, కౌంటింగ్ హాలులో పాటించాల్సిన నియమాలు, చెయ్యకూడని పనులు, ఈవీఎం, పోస్టల్ బ్యాలెట్, ఈటిపిబిఎస్ ఓట్ల లెక్కింపు విధానం, కౌంటింగ్ ఏజెంట్లుగా ఎవరిని నియమించాలి ఎంతమందిని నియమించవచ్చు, ఫుడ్ అరేంజ్మెంట్స్, వాహనాల పార్కింగ్, కమ్యూనికేషన్ హాల్, మీడియా ఫెసిలిటేషన్ సెంటర్, త్రీ లేయర్ సెక్యూరిటీ విధానం తదితర అంశాలలో తీసుకున్న చర్యలను అభ్యర్థులు మరియు ఎన్నికల ఏజెంట్లకు వివరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... అభ్యర్థులు మరియు ఏజెంట్లు కౌంటింగ్ ప్రక్రియను త్వరితగతిన పూర్తి చేసేందుకు పూర్తిగా సహకరించాలన్నారు. కౌంటింగ్ ప్రక్రియపై ఎన్నికల కమిషన్ జారీ చేసిన ఆదేశాలు సూచనలను పక్కాగా పాటించడం జరుగుతుందని పేర్కొన్నారు. కౌంటింగ్ కేంద్రంలో అత్యంత పటిష్టంగా మూడు లేయర్ల బందోబస్తు ఏర్పాటు చేశామని చెప్పారు. కౌంటింగ్ హాలులో క్రమశిక్షణతో ఉండాలని... ఏవైనా సందేహాలు వస్తే వెంటనే రిటర్నింగ్ అధికారి దృష్టికి తీసుకురావాలన్నారు. అనవసరమైన అల్లరి, సమస్యలు సృష్టిస్తే అలాంటి వారిని కౌంటింగ్ కేంద్రం నుంచి బయటికి పంపడమే కాకుండా హద్దు మీరి ప్రవర్తించిన వారిని అరెస్ట్ చేయవచ్చునని ఎన్నికల కమిషన్ స్పష్టంగా పేర్కొందని చెప్పారు. గెలుపు ఓటములు సహజం. వాటిని సమభావంతో తీసుకోవాలన్నారు. జూన్ 4న ఉదయం ఐదు గంటలకు సిబ్బంది 3వ దశ రాండమైజేషన్ చేసి కౌంటింగ్ టేబుల్స్ అలాట్ చేస్తారన్నారు. ఉదయం 6 గంటలకు స్ట్రాంగ్ రూములు తెరవడం జరుగుతుందని, ఎనిమిది గంటలకు పోస్టల్ బ్యాలెట్, 8:30 గంటలకు ఈవీఎంల ఓట్ల లెక్కింపు మొదలు పెట్టడం



జరుగుతుందన్నారు. ఆరోజు ఉదయం 7 గంటల లోపు ఏజెంట్లు అందరూ కౌంటింగ్ కేంద్రానికి చేరుకోవాలన్నారు. కౌంటింగ్ కేంద్రంలోకి ఎట్టి పరిస్థితులలో మొబైల్ ఫోన్స్, ఎలక్ట్రానిక్ వస్తువులు అనుమతించబడవని ఈ విషయాలను దృష్టిలో ఉంచుకోవాలని కోరారు. కౌంటింగ్ కేంద్రంలో గ్రౌండ్ ఫ్లోర్, మొదటి అంతస్తు, రెండో అంతస్తులో ఏ నియోజకవర్గం ఎక్కడ ఏర్పాటు చేశారు, ఏజెంట్లు ఎవరికి ఎక్కడ రిపోర్ట్ చేయాలి, ఫుడ్ కోర్టు, వాహనాల పార్కింగ్, కమ్యూనికేషన్ రూమ్, మీడియా కేంద్రం తదితరాలన్నీ తెలిపేలా సూచిక బోర్డులు ఏర్పాటు చేయడంతో పాటు సిబ్బంది కూడా సహకారం అందిస్తారన్నారు. కౌంటింగ్ హాలు లోకి ప్రవేశించేందుకు అధికారులు, సిబ్బంది, ఏజెంట్లకు విడివిడిగా బారికేడింగ్ ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. అందరూ సహకరించి ఓట్ల లెక్కింపును విజయవంతం చేయాలని కోరారు.అంతకుముందుగా జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు రాయచోటి ఆర్డీవో రంగస్వామి పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా కౌంటింగ్ ప్రక్రియ విధివిధానాలను అభ్యర్థులు మరియు ఎన్నికల ఏజెంట్లకు స్పష్టంగా వివరించారు. ఈ కార్యక్రమంలో డిఆర్ఓ సత్యనారాయణ రావు, కలెక్టరేట్ ఎలక్షన్ సూపరింటెండెంట్ నరసింహారావు, పార్లమెంట్ అభ్యర్థులు, ఎన్నికల ఏజెంట్లు తదితరులు పాల్గొన్నారు.

# ఎలక్షన్ కమిషన్ ఆదేశాలు

## అతిక్రమిస్తే కఠిన చర్యలు తప్పవు

### మూడంచెల భద్రత నడుమ పోలీసు నిఘా నీడలో కౌంటింగ్

### కౌంటింగ్ రోజు ప్రజలు ప్రశాంత వాతావరణంలో గడపండి

### స్పెషల్ డీఎస్పీ మోహన్‌రావు

కేవి.పల్లె , మే 31 ప్రభాతవార్తః మే 13న జరిగిన సార్వత్రిక ఎన్నికలు దష్ట్యా వచ్చే నెల 4వ తేదీన రాయచోటిలోని సాయి ఇంజినీరింగ్ కళాశాలలో కౌంటింగ్ జరగనున్నసందర్భంగా అభ్యర్థులు ఐడీ కార్డు కలిగిన కౌంటింగ్ ఏజెంట్లు తప్ప మరెవ్వరు రాయచోటికి వెళ్లకూడదని రాయచోటి స్పెషల్ డీఎస్పీ మోహన్‌రావు అన్నారు. స్థానిక పోలీసు స్టేషన్ ఆవరణలో వచ్చే నెల 4న రాయచోటిలో జరిగే ఎన్నికల ఫలితాలపై రాజకీయ పార్టీ నాయకులకు కార్యకర్తలు సలహాలు సూచనలు తెలియజేశారు.



4 లో

# మండలంలో 42మందికి నోటీసులు జారీ

2,4 లో

### ఈ ఏడాది ఖరీఫ్ కు నాణ్యమైన

## విత్తనకాయ లనే అందజేస్తున్నాం

### అన్నమయ్య జిల్లా జేడీ చంద్రనాయక్



# ప్రత్యర్థి ఎదుగుదలను ఓర్వలేకే... యువకుడు దారుణహత్య

## ఏడుగురు నిందితులు అరెస్టు

## హత్యకు ఉపయోగించిన కొడవళ్ళు, కారు, ఆటో, ద్విచక్రవాహనం స్వాధీనం

## వివరాలు వెల్లడించిన డిఎస్‌పి ప్రసాద్‌రెడ్డి

మదనపల్లెక్రైం, మే 31 ప్రభాతవార్త :

తనతో పాటు ప్లాట్లు వ్యాపారం చేసుకుంటూ తరువాత విడిపోయి తనకంటే వేగంగా ఎదుగుతున్న ప్రత్యర్థిని మట్టుపెట్టడమే లక్ష్యంగా ప్రణాళిక రచించిన నిందితుడు తన అనచరులతో కలసి కొడవళ్ళతో అతి కిరాతకంగా నరికి హత్య చేశాడు. హత్యానంతరం రంగంలోని దిగువ పోలీసులు హత్యకు పాల్పడిన నిందితులను శుక్రవారం అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించారు. ఈమేరకు డిఎస్‌పి ప్రసాద్‌రెడ్డి, రెండవ పట్టణ సిఐ యువరాజ్ విలేకర్లతకు తెలిపిన వివరాలిలావున్నాయి. పట్టణంలోని గొల్లపల్లెకు చెందిన కొండువల్లి ఆనంద్, రామారావుకాలనీకి చెందిన పుంగనూరు శేషాద్రిలు కలసి ప్లాట్లు వ్యాపారం నిర్వహించుకుటూ జీవనం చేసేవారు. అయితే ఇద్దరి మధ్య మనస్పర్థలు రావడంతో పుంగనూరు శేషాద్రి ఆరు నెలల క్రితం కొండువల్లి ఆనంద్ నుంచి విడిపోయాడు. అప్పటి నుంచి తానే సొంతంగా ప్లాట్లు వ్యాపారం చేసుకుంటూ కొనసాగేవాడు. ఈ నేపథ్యంలో పుంగనూరు శేషాద్రి తనకంటే వేగంగా ఎదుగుతున్నాడన్న అక్కసును నింపుకున్న కొండువల్లి ఆనంద్ అతినిని ఎలాగైనా మట్టు కరిపించాలని పథకం పన్నాడు. అనుకుందే తడువుగా తన అనుచరులు స్నేహితులతో కలసి పుంగనూరు శేషాద్రిని చంపేందుకు ప్రణాళిక రచించాడు. ఈనెల 24న ముహుర్తం ఖరారు చేసుకొని తన అనుచరులైన మణికంత, మహేష్ రాజశేఖర్, చెన్నారెడ్డి,





చరుణ్‌కుమార్, నజీర్‌ఖాన్‌లతో కలసి స్కెచ్ వేసుకొన్నారు. పదునైన కొడవళ్ళు, సమ్మెటలను తీసుకొని పుంగనూరు శేషాద్రి నివసిస్తున్న అనపగుట్టలోని శ్రీవారినగర్ కాలనీలోఅర్ధరాత్రి 12గంటలకు వెళ్లారు. శేషాద్రి ఇంటి తలుపులను ధ్వంసం చేసి, ఇంట్లో నిద్రిసునతన్న అతన్ని లేపారు. శేషాద్రి భార్యకుమార్తె కళ్ళముందే వెంట తెచ్చుకొన్న కొడవళ్ళతో అతి కిరాతకంగా నరికి చంపారు. సమాచారం అందుకొన్న పోలీసులు సంఘటనా స్థలానికి వెళ్ళేలోపే నిందితులు పరారయ్యారు. మృతుడు శేషాద్రి భార్యకమల ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసిన పోలీసులు నిందితుల కోసం గాలింపు చేపట్టారు. శుక్రవారం నిందితులు ఇన్నోవాకారులో పారిపోతున్నట్లు సమాచారం రావడంతో వారిని పట్టుకొన్న పోలీసులు స్టేషన్‌కు తరలించి విచారించడంతో తామే శేషాద్రిని హత్య చేసినట్లు ఒప్పుకొన్నారు. ఈ మేరకు నిందితులను అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించారు. ఈ హత్యలో మరో ఇద్దరు నిందితులు రుద్ర, హరి పాత్ర ఉందని వారిని త్వరలో అరెస్టు చేస్తామని డిఎస్‌పి పేర్కొన్నారు.రెండవపట్టణఎస్‌ఐ వెంకట సుబ్బయ్య, ఒకటో పట్టణ సిఐ వల్లిబాష, రూరల్ సిఐ శేఖర్, తాలూకా సిఐ సద్గురుడు, సిబ్బంది చాకచక్యంగా వ్యవహరించి నిందితులను పట్టు కొన్నట్లు డిఎస్‌పి, సిఐ యువరాజ్‌లు తెలిపారు. నిందితులను చట్టప్రకారం కఠిన శిక్షణ పడేలాగా చర్యలు తీసుకొంటామని వారు పేర్కొన్నారు.

# మూడురోజులే

## ఫలితాల కోసం ఉత్కంఠగా ఎదురుచూపులు

## ఎమ్మెల్యే, ఎంపి అభ్యర్థుల్లో టెన్షన్...టెన్షన్

మదనపల్లె, మే 31 ప్రభాతవార్త :

సార్వత్రిక ఎన్నికల కౌంటింగ్‌కు ఇక సమయం 3రోజులు మాత్రమే ఉండడంతో ఫలితాల కోసం అన్ని నియోజకవర్గాల ప్రజలు ఉత్కంఠంగా ఎదురుచూస్తున్నారు. ఎప్పుడెప్పుడా జూన్ 4 వస్తుందంటూ ఆసక్తిగా ఎదురుచూడడం జరుగుతోంది. ఫలితాలు ఎలా ఉంటాయోనంటూ ఎమ్మెల్యే, ఎంపి అభ్యర్థుల్లో టెన్షన్..టెన్షన్ నెలకొంది. అభ్యర్థులకే కాకుండా పార్టీ కార్యకర్తల్లో కూడా టెన్షన్ మొదలైంది. ప్రధానంగా వైకాపా, తెలుగుదేశం పార్టీలకు చెందిన వారే అధికంగా ఫలితాల పట్ల టెన్షన్‌కు గురవుతున్నారు. సోషల్‌మీడియాలో వచ్చే సర్వేల ఆధారాలతో బెట్టింగ్‌లు కూడా జోరుగా కాస్తున్నారు. తమ పార్టీ అభ్యర్థే గెలుపొందుతారు. తమ పార్టీనే రాష్ట్రంలో అధికారంలోకి వస్తుదంటూ కూడా జోరుగా బెట్టింగులు జరుగుతున్నాయి. సమయం లేదు మిత్రమా అంటూ పార్టీల అనుచర వర్గాల్లో సార్వత్రిక ఎన్నికల ఫలితాలకు సంబంధించి ఓ రకమైన ఆందోళన నెలకొంది. ఎటుచూసినా ఎన్నికల ఫలితాల పట్లే చర్చించుకోవడం జరుగుతోంది. పట్టణాల నుంచి గ్రామీణ ప్రాంతాల వరకు ఎన్నికల ఫలితాలపై చర్చ జరుగుతోంది. ఇక పందాలు వారి ఇష్టం వచ్చిన విధంగా కాస్తున్నారు. ఓట్లు లెక్కింపు విషయంలో కూలాల



ప్రాతిపదికంపైన కూడా బెట్టింగులు కట్టుకొంటున్నారు. పోలింగ్‌బూతుల వారీగా కూడా పందాలు కాస్తున్నారు. గతంలో ఎన్నడూ లేని విధంగా ఈ ఎన్నికల ఫలితాలు అందరిలోనూ ఉత్కంఠం రేపుతోంది. అభ్యర్థుల జాతకాల పట్ల కూడా గెలుపుపై నమ్మకంగా ఉంటున్నారు. ఏది ఏమైనా మూడు రోజుల్లో రాజకీయ పార్టీల భవిష్యత్తు తేలనున్నది. ప్రధానమైన రెండు పార్టీల్లో ఏ పార్టీ అధికారం చేపట్టినా ప్రతిపక్ష పార్టీకి భవిష్యత్తు ఉండదంటూ ప్రచారాలు చేసుకోవడం జరుగుతోంది. రెండు పార్టీలకు చెందిన వ్యవస్థాపక అధినేతలు విదేశాల నుంచి రాష్ట్రానికి తిరిగి రావడం జరిగింది. విదేశాలనుంచి ఏయిర్‌పోర్టుకు వచ్చినపుడు ఇరువురిని సిఎం..సిఎం అంటూ ఆయా పార్టీల అనుచర వర్గాలు నినాదాలు ఇవ్వడం జరిగింది. రెండు పార్టీల్లోని అధినేతల్లో ముఖ్యమంత్రి పదవి ఎవరికి వరిస్తుందో వేచి చూడాల్సి ఉంది.

## కౌంటింగ్ హాల్లోకి ఏజెంట్లకు మాత్రమే అనుమతి

### - విజయోత్సవ ర్యాలీలకు అనుమతి లేదు- సీఐ జీవన్ గంగనాథ్‌బాబు



గాలివీడు, మే 31(ప్రభాతవార్త):

కౌంటింగ్ రోజు ఏజెంట్లకు తప్ప మిగిలిన వారికి అనుమతి లేదని, ఇతరులెవ్వరూ కౌంటింగ్ కేంద్రం వద్దకు రావద్దని లక్కిరెడ్డిపల్లి సీఐ జీవన్‌గంగనాథ్‌బాబు సూచించారు. శుక్రవారం స్థానిక ఎస్ఐ వెంకటప్రసాద్‌తో కలిసి గాలివీడు పోలీస్‌స్టేషన్లో వివిధ రాజకీయ పార్టీల నాయకులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జూన్ 4వ తేదీ ఎన్నికల ఫలితాల సందర్భంగా జిల్లా కేంద్రం రాయచోటి పట్టణంలోని కౌంటింగ్ కేంద్రం వద్ద 144 సెక్షన్ అమలులో ఉంటుందని అనవసరంగా అక్కడికి వచ్చి ఇబ్బందులకు గురికావద్దన్నారు. అంతేగాక అక్కడికి వచ్చి ఇబ్బందులకు గురికావద్దన్నారు. ఎన్నికల ఫలితాల అనంతరం విజయోత్సవ ర్యాలీలకు ఎలాంటి అనుమతులు లేవని గుర్తుకు చేశారు. నిబంధనలకు విరుద్ధంగా శాంతిభద్రతలకు విఘాతం కలిగిస్తే ఎంతటి వారినైనా ఉపేక్షించేది లేదని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో వివిధ పార్టీల రాజకీయ నాయకులు, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

## ఘనంగా మాసాబీబిగంధం మహోత్సవం



పెద్దమండ్యం మే 31 ప్రభాతవార్త

మండలంలో కుషావతినదీ తీరానవెలసిన మాసాబీబిదర్గా గంధంమహోత్సవం గురువారం రాత్రిఘనంగా నిర్వహించారు. వివిదరకాలపూలమాలలతో, విద్యుత్‌దీపాల అలంకరణలో, బళ్ళారిడ్రమ్ముల మేళతాళాలతో, బాణాసంచా పేలుళ్ళమధ్య ఫకీర్లవాయిద్యాలనడుమ పురవీధులగుండాతిరుగుతూ కడపగురువులు సయ్యద్‌షా ఆరిఫుల్లాహుస్సేని ఆద్వ ర్యంలో చదివింపులు గావించారు. భక్తులుచాలామంది పాల్గొని అమ్మవారికిచదివింపులు గావించి మొక్కుబడులు తీర్చుకున్నారు. సర్పంచ్‌బాషాఆద్వర్యంలో అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. శుక్రవారం రాత్రికిఖవ్వాలీ(గానాబజానా) కార్యక్రమం రసవత్తరంగా సాగింది. ఉరుసుత్సవంలో పాల్గొన్న భక్తులుప్రజలు విశ్శేషంగాపాల్గొని ఉరుసుమహోత్సవంనుజయప్రదం చేశారని నిర్వాహకులు అన్నారు. ఖవ్వాలిగాయకులతో పాటకచ్చేరి ప్రజలను ఆకట్టుకుంది. ఈకార్యక్రమంలోకమిటినిర్వాహకులుపాల్గొని ఉరుసును ఘనంగాజరిపించారు.

## ఘనంగా సూపర్‌స్టార్ కష్ణ 81వ జయంతి వేడుకలు



పీలేరు, మే 31 ప్రభాతవార్తః

శుక్రవారం సూపర్‌స్టార్ కష్ణ అభిమాన సంఘం ఆధ్వర్యంలో అన్నమయ్య జిల్లా పీలేరు ఆర్టీసీ బస్టాండు ఆవరణంలో కష్ణ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా కష్ణ చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివ్వాలులు అర్పించారు. ఈసందర్భంగా కష్ణ అభిమాన సంఘం అధ్యక్షులు పసుపులేటి వెంకటరమణ(బుక్‌స్టాల్ రమణ) మాట్లాడుతూ సాంకేతికంగా తెలుగు చిత్ర రంగాన్ని హాలీవుడ్ స్థాయికి తీసుకెళ్లిన ఘనత సూపర్‌స్టార్ కష్ణ దేనన్నారు. పద్మాలయ స్టూడియోస్ నిర్మించిన మోసగాడు, పాడిపంటలు పలు హిందీ సినిమాలను కూడా నిర్మించారు. దర్శకుడిగా సింహాసనం, కొడుకుదిద్దిన కాపుం, నాగాస్త్రంవంటి చిత్రాలను రూపొందించారు. ప్రయాణికులకు ఓఆర్ఎస్ పాకెట్లు, స్వీట్లు పంచిపెట్టారు. పై కార్యక్రమంలో ఎస్ఎండీ షఫీ పూల భాస్కర్, విశ్రాంత ఉపాధ్యాయులు రామమూర్తి, సాదిక్‌బాషా, మయూర్‌నాధ్ శర్మ, కష్ణ అభిమానులు ప్రయాణికులు పాల్గొన్నారు.

## మధ్యాహ్న భోజన నిర్వాహకులకు శిక్షణ



కేవి.పల్లె, మే 31 ప్రభాతవార్తః

మండలంలోని ప్రభుత్వ పాఠశాలలో మధ్యాహ్నం భోజనం నిర్వహిస్తున్న వంట వారికి ఒక్కరోజు శిక్షణ సమావేశం స్థానిక ఆదర్శ పాఠశాలలో నేడు నిర్వహించడం జరిగింది. ఎంఈఓ రెడ్డిబాషా, సుబ్రమణ్యంరెడ్డి ల ఆధ్వర్యంలో జిల్లా రీసోర్సుపర్సన్ నాగమ్మ మధ్యాహ్న భోజన నిర్వాహకులకు మెలుకువలు శిక్షణఇవ్వడం జరిగింది. భోజనం వండే సందర్భంలో పాటించాల్సిన జాగ్రత్తలు, శుభ్రత మెనూ ప్రకారం వండే విధానం గురించి వంట నిర్వాహకులకు తెలియజేశారు. అనంతరం రోజు వారి మెనూ పైన వంటల పోటీలు నిర్వహించి ఎంఈఓ చేతుల మీదుగా బహుమతులు అందజేశారు. ఈసమావేశానికి మండలంలోని అన్ని ప్రభుత్వ పాఠశాలల మధ్యాహ్న భోజన నిర్వాహకులు సీఆర్పీలు మండల విద్యాశాఖ కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

### 2న మిన్నంరెడ్డిగారిపల్లెలో

## శ్రీనల్ల గంగమ్మతల్లి తిరుణాల

కేవి.పల్లె, మే 31 ప్రభాతవార్తః మండలంలోని సొరకాయలపేట పంచాయతీ మిన్నంరెడ్డిగారిపల్లెలో వెలసిన శ్రీనల్ల గంగమ్మతల్లి తిరుణాల 2వ తేదీ ఆదివారం నుంచి

3వ తేదీ సోమవారం వరకు అత్యంత వైభవంగా నిర్వహించబడునని మండల సచివాలయ కన్వీనర్ సతీష్‌రెడ్డి గ్రామ పెద్దలు తెలిపారు. 2వ తేదీన ఆదివారం ఉదయం అమ్మవారికి

అభిషేకం, ప్రత్యేక అలంకరణ రాత్రి 9గంటల నుంచి చాందినిబండ్ల ఊరేగింపు ప్రత్యేక పూజలు జరుగును. 3వ తేదీ సోమవారం బోణాలు సమర్పణ పొంగళ్ల ప్రత్యేక పూజలు జరుగునుజ

సాయంత్రం 6గంటలకు అమ్మవారి నిమర్జన కార్యక్రమం అత్యంత వైభవంగా జరుగునని భక్తులు ఈకార్యక్రమంలో పాల్గొని అమ్మవారి కపకు పాత్రులు కాగలరన్నారు.

## యువత జీవితల్లో పొగాకు మరక

### డాక్టర్ చంద్రశేఖర్



పీలేరు, మే 31 ప్రభాతవార్తః

పిల్లలు యుక్త వయస్కులను ఆకర్షించే ప్రధాన ఉత్పత్తులలో నేడు పొగాకు వాటి ఉత్పత్తులు చోటుచేసుకోవడం విచారకరమని డాక్టర్ చంద్రశేఖర్ ఆవేదన వ్యక్తపరిచారు. శుక్రవారం ముదుపులవేముల లో నిర్వహించినప్రపంచ పొగాకు వ్యతిరేక దినోత్సవం సందర్భంగా డాక్టర్ చంద్రశేఖర్ మాట్లాడుతూ పొగాకు వాటి ఉత్పత్తుల నుంచి యువతను భవిష్యత్తు తరాలను రక్షించే బాధ్యత అందరిదని లేనిచో క్యాన్సర్, అధిక రక్తపోటు, పక్షవాతం, ఆస్తమా, తదితర నివారణ లేని వ్యాధులే కాకుండా వ్యసనం, జ్ఞాపక శక్తి తగ్గడం, ఏకాగ్రత లోపించడం లాంటి సమస్యలతో జీవితాంతం బాధపడటం జరుగుతుందన్నారు. సిగిరెట్, బీడీ, పాన్‌పరాగ్, హాన్సువంటి పొగాకు ఉత్పత్తులను తక్షణమే ఆపాల్సిన అవసరం యువతపై ఉందని డాక్టర్ యువతకు హితవు పలికారు. ఈకార్యక్రమంలో హెల్త్ ఎడ్యుకేటర్ కొండయ్య, ఏఎన్ఎం వసుంధర, నాగముత్యం, ధరని రెడ్డిమోహన్ , ఆశ కార్యకర్తలు పాల్గొన్నారు.

## కౌంటింగ్‌కు అనుమతి తప్పనిసరి



పీలేరు, మే 31ప్రభాతవార్తః

రాయచోటిలో జరిగే ఓట్ల లెక్కింపులో పాల్గొనే ఏజెంట్లకు తప్పని సరిగా ఎన్నికల అదికారి నుంచి గుర్తింపు కార్డులు తీసుకోవాలని డిప్యూటీ కలెక్టర్ రమా అన్నారు. శుక్రవారం

స్థానిక రెవెన్యూ కార్యాలయంలో కౌంటింగ్‌పై ప్రజా ప్రతినిధులకు ఏజెంట్లుగా వచ్చే వారికి అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈసందర్భంగా ఆమె మాట్లాడుతూ ఏజెంట్లు స్ట్రాంగ్ రూము వద్దకు ఉదయం 6గంటలకు చేరుకోవాలన్నారు కౌంటింగ్ హాలు లోకి ఏజెంట్లు 7గంటలకు రావాలని 8గంటలకు కౌంటింగ్ ప్రారంభమవుతుందన్నారు. కౌంటింగ్‌లో ఎలాంటి ఇబ్బందికర పరిస్థితులు తలెత్తిన తప్పకుండా పోలీసు కేసులు పెడతారని ఆమె హెచ్చరించారు. ఏజెంట్లుగా వచ్చేవారు వివాదాలకు దూరంగా ఉండాలని ప్రతి ఈవీఎంను క్షుణ్ణంగా తనిఖీచేసి ఏఏ పార్టీకి ఎన్నెన్ని ఓట్లు వచ్చాయని పరిశీలించుకోవాలన్నారు. ఒకసారి ఈవీఎంలు తిరిగి స్ట్రాంగు రూమ్‌కి చేరిన తరువాత ఎట్టి పరిస్థితిలోను రెండో పర్యాయం కౌంటింగ్ చేయరని స్పష్టం చేశారు. ఈకార్యక్రమంలో తహాశీల్దారు మహబూబ్‌బాషా, డీటీ సుబ్రమణ్యం, వివిధ పార్టీల ప్రతినిధులు, ఏజెంట్లు పాల్గొన్నారు.

## జగన్ ప్రభుత్వానికి ప్రత్యేక స్థానం

తొండూరు, మే 31, ప్రభాతవార్త ః



గడిచిన ఐదేళ్లలో ఎన్నో విప్లవాత్మక సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టి నిరుపేద ప్రజల జీవితాల్లో సరికొత్త వెలుగులు నింపి ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి నేతృత్వంలోని వైఎస్ఆర్‌సీపీ ప్రభుత్వానికి ప్రత్యేకస్థానం లభించిందని సింహాద్రిపురం వ్యవసాయ మార్కెట్ కమిటి వైస్‌ఛైర్మన్ గుజ్జుల నాగేశ్వర్‌రెడ్డి అన్నారు. శుక్రవారం ఆయన విలేకర్లతో మాట్లాడుతూ కుల, మత పార్టీలు, ప్రాంతాలకు అతీతంగా ప్రజారంజక పాలన అందించిన ఏకైక ప్రభుత్వంగా వైఎస్ఆర్‌సీపీ జగన్ ప్రభుత్వానికి ప్రత్యేక స్థానంగా నిలిచిపోతుందన్నారు. మధ్యవర్తుల ప్రమేయం లేకుండా డీబీటీ ద్వారా నేరుగా లక్షల కోట్ల రూపాయలను లబ్ధిదారుల ఖాతాల్లో జమ చేసి అవినీతి రహిత పాలనకు శ్రీకారం చుట్టిన గొప్ప ముఖ్యమంత్రిగా జగనన్న సరికొత్త చరిత్ర సృష్టించారన్నారు. పథకాలకు అర్హతలే ప్రామాణికంగా, ఎటువంటి వివక్షకు తావు లేకుండా వాలంటరీ వ్యవస్థ ద్వారా నేరుగా ఇంటి గుమ్మం వద్దకు పాలనను తీసుకువచ్చిన ఘనత వైఎస్ఆర్‌సీపీ ప్రభుత్వానికి దక్కుతుందన్నారు. టీడీపీ ప్రభుత్వ పాలనలో ఏ చిన్న పని కావాలన్నా ప్రభుత్వ కార్యాలయం చుట్టూ తిరగాల్సిన దుస్థితి ఉండేదని, జగనన్న అధికారంలోకి వచ్చిన తరువాత కరోనా వంటి తీవ్ర సంక్షేమ పరిస్థితులలో సైతం ప్రతి ఇంటికి సంక్షేమాన్ని అందించారన్నారు. రాష్ట్రంలో మరింత సంక్షేమ పథకాలు అమలు కావాలన్నా, రాష్ట్రమంతా అభివృద్ధి పథకంలో దూసుకుపోవాలన్నా మరోసారి ముఖ్యమంత్రిగా వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి రావాలని ప్రజలంతా కోరుకుంటున్నారన్నారు.

## శ్రీచైతన్య డిగ్రీ కళాశాలలో

### ఘనంగా వార్షికోత్సవ వేడుకలు

పులివెందుల, మే 31, ప్రభాతవార్త ః




పులివెందులలోని శ్రీచైతన్య డిగ్రీ కళాశాలలో శుక్రవారం వార్షికోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. విద్యార్థిని, విద్యార్థులు పాల్గొని నృత్యాలు చేసి అలరించారు. ఈ కార్యక్రమంలో కళాశాల కరస్పాండెంట్ ఎ.నారాయణరెడ్డి పాల్గొని విద్యార్థులను ఉద్దేశించి ప్రసంగించారు. ఈ వేడుకలో డైరెక్టర్లు పి. వెంకట సుబ్బారెడ్డి, ఎ.నీరజ, ప్రిన్సిపల్ వై.నారాయణరెడ్డి, అధ్యాపక బృందం పాల్గొన్నారు.

## ఐదవ రోజు త్రైత సిద్ధాంత భగవద్గీత ప్రచారం



**పీలేరు, మే 31 ప్రభాతవార్తః వేసవి సెలవుల సందర్భంగా మే 27 నుంచి జూన్ 2వ తేదీ వరకు అన్నమయ్యజిల్లా పీలేరు మ ండలంలోని**

రెడ్డివారిపల్లె వేపులబైలు, తుమ్మలగుంటపల్లె, కోపూటవారిపల్లె రేగళ్లు 5 గ్రామాల్లో త్రైత సిద్ధాంతం-ప్రబోధ సేవాసమితి ఇందూజ్ఞాన వేదిక నెల్లూరు కమిటీ సభ్యులు ఆద్వర్యంలో త్రైత సిద్ధాంత భగవద్గీత ప్రచారం నిర్వహించారు. భగవద్గీతలోని పురుషోత్తమ ప్రాప్తి యోగం అధ్యయం నందు 16వ శ్లోకంలోక్షర పురుషుడు అని జీవాత్మ గురించి అక్షర పురుషుడు అని ఆత్మ గురించి 17వ శ్లోకంలో పురుషోత్తముడు అని పరమాత్మ గురించి చెప్పారు. అంటే జీవాత్మ, ఆత్మ పరమాత్మ గురించి చెప్పారు. జీవాత్మ ఆత్మ పరమాత్మ అనే మూడు ఆత్మలు ఆధ్మాత్మికంలో ముఖ్యమైనవని అర్థం, దీని ఆధారంగానే త్రైత సిద్ధాంత భగవద్గీతన గురువుగారు వ్రాశారు. .. ఒక సిద్ధాంతాన్ని ప్రతి పాదన చేసి శాస్త్ర బద్ధతతో కూడిన జ్ఞానంను అందించారు. ఈకార్యక్రమంలో త్రైత సిద్ధాంతం ప్రబోధ సేవాసమితి ఇందూజ్ఞానవేదిక నెల్లూరు కమిటీ అధ్యక్షులు సురమౌళి, సోమశేఖర్, రామకష్ణ, సునీల్, పద్మజ, జ్ఞానేశ్వర్, సుమలత, పూర్ణిమ తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు పరిశోదనలు ఎంతో కీలకం

### డిఆర్‌డిఓ డాక్టర్ రాంప్రభు



మదనపల్లె, మే 31 ప్రభాతవార్త :

ఇంజనీరింగ్ విద్యార్థులకు సాంకేతిక రంగాల్లో పరిశోదనలు ఎంతో కీలకమని గవర్నమెంటు ఆఫ్ ఇండియా జాయింట్ డైరెక్టర్ డాక్టర్ డిఆర్‌డిఓ టి.రాంప్రభు తెలిపారు. పట్టణ సమీపంలోని పుంగనూరు రోడ్డులో ఉన్న ఆదిత్య ఇంజనీరింగ్ కళాశాలలో శుక్రవారం సెకండ్ నేషనల్ కాన్ఫరెన్స్ ఆన్ కంటెంటెంపరి ఇస్సూస్ ఇన్ సైన్స్ ఇంజనీరింగ్ అండ్ టెక్నాలజీ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈకార్యక్రమానికి ముఖ్య అతిధిగా విచ్చేసిన ఆయన మాట్లాడుతూ కాన్ఫరెన్స్ ప్రత్యేకత, ప్రస్తుతం సైన్స్ ఇంజనీరింగ్ అండ్ టెక్నాలజీలో ఉన్న మార్పులు ఇంజనీరింగ్ విద్యార్థులు ఏ విధంగా ఉపయోగించుకోవాలో తెలియజేశారు. అనంతరం కళాశాల డైరెక్టర్ డాక్టర్ ఎస్.రామలింగారెడ్డి మాట్లాడుతూ సమకాలిన సమస్యలను పరిష్కరించడానికి శాస్త్ర ఇంజనీరింగ్, సాంకేతిక రంగాలలో పరిశోదనలు ఎంతో కీలకమని బోధించారు. ప్రిన్సిపాల్ డాక్టర్ సతీష్‌బాబు మాట్లాడుతూ లాంటి సదస్సుల వల్ల విద్యార్థులలో కొత్తకొత్త ఆవిష్కరణలు చేయడానికి దోహదపడుతాయన్నారు. ఈకార్యక్రమంలో కన్వీనర్ గంగాధర్‌రెడ్డి, కరస్పాండెంట్ రామ్మోహన్‌రెడ్డి, అధ్యక్షులు ఎం.నాగమల్లారెడ్డి, కోఆర్డినేటర్ డాక్టర్ పి.అమరనాథ్‌రెడ్డి, సుబ్రమణ్యం తదితరులు పాల్గొన్నారు.

## ఎన్నికల కౌంటింగ్‌పై అవగాహన సదస్సు

మదనపల్లె, మే 31 ప్రభాతవార్త :




సార్వత్రిక ఎన్నికలకు సంబంధించి కౌంటింగ్‌రోజు తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి నియోజకవర్గ ఆర్ఓ హరిప్రసాద్ అవగాహన సదస్సు నిర్వహించారు. శుక్రవారం సబ్‌కలెక్టరేట్ కార్యాలయంలో నియోజకవర్గంలోని అన్ని రాజకీయ పార్టీలకు చెందిన కనెంటెస్టింగ్ అభ్యర్థులకు ఎన్నికల కౌంటింగ్‌రోజు తీసుకోవాల్సిన జాగ్రత్తలపై ఆయన అవగాహన సదస్సు నిర్వహించారు. ముఖ్యంగా శాంతిభద్రతలకు సంబంధించి కూడా వివరించారు. ఎన్నికల నియమావళిని ప్రతి ఒక్కరూ పాటించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో టిడిపి, వైకాపా, కాంగ్రెస్, బిజెపి పార్టీలకు చెందిన నాయకులు, అభ్యర్థులు పాల్గొన్నారు.

## క్రికెట్ టోర్నమెంటు విజేతగా దిగువబోయపల్లి టీమ్



మదనపల్లె, మే 31 ప్రభాతవార్త :

క్రికెట్ టోర్నమెంటు విజేతగా దిగువబోయపల్లెకు చెందిన టీమ్ నిలిచారు. కురబలకోట మండలం కనసానివారిపల్లె గ్రామ పంచాయితీ దిగువబోయపల్లె గ్రామానికి చెందిన ఉలికి రెడ్డప్ప కుమారుడు ఉలికి నరసింహులు మూడేళ్ళ క్రితం ప్రమాదవశాత్తు మరణించాడు. ఆయన జ్ఞాపకార్థంగా ఆయన సోదరులు మల్లికార్జున, నాగరాజు, నరసింహులు, కుమారులు జశ్వంత్, లక్ష్మన్‌ల ఆధ్వర్యంలో శుక్రవారం కురబలకోట జిల్లాపరిషత్ హైస్కూల్‌లో క్రికెట్ టోర్నమెంటు నిర్వహించారు. మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన క్రికెట్టుజట్లు పాల్గొన్నాయి. ఈ టోర్నమెంటు పోటీల్లో దిగువబోయపల్లె చెందిన టీమ్ గెలుపొంది మొదటి బహుమతి అందుకొంది. ఈ సందర్భంగా నిర్వాహకులు మాట్లాడుతూ రాబోయే రోజుల్లో సేవా కార్యక్రమాలు నిర్వహిస్తామన్నారు.

## సమ్మర్ క్యాంపులతో విజ్ఞానం పెంపు

కురబలకోట, మే 31 ప్రభాతవార్త :

వినియోగించుకోవడం వల్ల విద్యార్థులకు విజ్ఞానం పెరుగుతుందని కురబలకోట గ్రంథాలయ అధికారి చంద్రానాయక్ అన్నారు. కురబలకోట గ్రంథాలయంలో సమ్మర్ క్యాంపులను నిర్వహించడం జరుగుతోంది. ఇందులో భాగంగా వేసవి సెలవుల్లో విద్యార్థులకు ఇంగ్లీష్ రాయడం, చదవడం, తెలుగు కథలతో పాటు పుస్తకరచన, ఆటల పోటీలు తదితర అంశాలపై విద్యార్థులకు నేర్పించడం జరుగుతోందని ఆయన తెలిపారు. సమ్మర్ క్యాంపు చివరిరోజున ప్రతిభ కనపరచిన విద్యార్థులకు బహుమతులను పంపిణీ చేయడం జరుగుతోందని తెలిపారు.

## ప్రపంచ పొగాకు వ్యతిరేక దినోత్సవం




చాపాడు, మే 31, ప్రభాతవార్త: స్థానిక ప్రాధమిక ఆరోగ్య కేంద్రం నందు శుక్రవారం చాపాడు వైద్యాధికారి డాక్టర్ రాజేష్ ఆధ్వర్యంలో ప్రపంచ పొగాకు వ్యతిరేక దినోత్సవాన్నినిర్వహించారు. ఈ సంధర్భంగా డాక్టర్ మాట్లాడుతూ పొగాకు మన శరీరంలో ప్రతి అవయవాన్ని నాశనం చేస్తుందని ప్రజలకు తెలిపారు. 13-15సంవత్సరాల వయస్సుగల విధ్యార్థులు సిగరెట్లు, బీడీలు, చుట్టలు, పొగాకు ఉత్పత్తులు, గుట్కాలాంటివి వినియోగిస్తున్నారని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. 38శాతం సిగరెట్లు, 47శాతంబీడీలు, 52శాతం పొగలేని పొగాకు వినియోగాన్ని ప్రారంభిస్తున్నారన్నారు. పొగాకు నువ్వు కాలిస్తే తర్వాత నీ జీవితాన్ని కాల్చేస్తుందని ఆయన హెచ్చరించారు. ఊపిరితిత్తులక్యాన్సర్, గొంతు క్యాన్సర్, కడుపు క్యాన్సర్, లుకేమియా వంటి ప్రమాదకరమైన జబ్బులు వస్తాయన్నారు. నక్కలదిన్నె ప్రాధమిక ఆరోగ్య కేంద్రం నందు డాక్టర్ కావ్య మాధురీ, డాక్టర్ ఓబులేసులు, సోమవాపురం సచివాలయం పరిధిలో డాక్టర్ శ్రీవాణిలు పొగాకు వ్యతిరేక దినోత్సవంపై మాట్లాడారు. ఈ కార్యక్రమంలో మండల ఆరోగ్యవిస్తరణఅధికారి రాఘవయ్య, సూపర్‌వైజర్స్ సరస్వతి, బాబురెడ్డి, ఫార్మసిస్ట్ సుభాషిని, సీనియర్ అసిస్టెంట్ లోకేష్, వైద్య సిబ్బంది, రోగులు, ప్రజలు పాల్గొన్నారు.

## మండలంలో 42మందికి నోటీసులు జారీ

దువ్వూరు, మే 31, ప్రభాతవార్త:

4వ తేదిన పార్లమెంట్, అసెంబ్లీ ఎన్నికల ఫలితాలు వస్తున్నందున ముందుజాగ్రత్త చర్యగా డీఎస్పీ వెంకటేశ్వర్లు ఆదేశాల మేరకు 42మందికి నోటీసులు జారీ చేసినట్లు ఎస్ఐ శ్రీనివాసులు తెలిపారు. ఈ నోటీసులలో ఇద్దరికి ఈనెల 1వ తేది నుండి 6వ తేది వరకు గృహనిర్భందంలో ఉండవలసిందిగాఆదేశించామన్నారు. మిగతా 40మందిని ఇంట్లోనే ఉండాలని ఎటువంటి అల్లర్లకు గాని ఊరేగింపులు కానీ బాణాసంచాలలో కాని పాల్గొనరాదని పేర్కొన్నారు. 6వ తేది

వరకు ఎటువంటి ఊరేగింపులు, బాణాసంచా కాల్చడం వంటి వాటిని నిషేధిచామన్నారు. అలాగే 8మంది రౌడీషీటర్లకు కూడ నోటీసులు జారీ చేశామని వీరందరిపైపోలీస్ నిఘా ఏర్పాటుచేశామన్నారు. అందువల్ల ప్రజలందరూ ప్రశాంతంగా ఉండాలని ఎస్ఐ కోరారు.

## వేంపల్లెలో ఘనంగా హనుమజ్జయంతి వేడుకలు



వేంపల్లె, మే 31, ప్రభాతవార్త ః
వేంపల్లెలోని మెయిన్‌బజార్‌లో ఉన్న ఆంజనేయస్వామి దేవాలయంలో శుక్రవారం నుండి రెండు రోజుల పాటు హనుమజ్జయంతి ఉత్సవాలు భక్తి శ్రద్ధలతో ఘనంగా నిర్వహిస్తున్నట్లు ఆలయ ఈవో విశ్వనాథ్‌రెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉత్సవాల్లో భాగంగా నేడు ఆలయంలో ఆలయ ప్రధాన అర్చకులు హరిప్రవీణ్ నేతృత్వంలో వేకువజామునే స్వామివారికి వేదోచ్ఛారణలతో పూజా కార్యక్రమాలు నిర్వహించారు. భక్తుల సహకారంతో చేయించిన కవచంతో స్వామివారిని అలంకరించి భక్తులకు ప్రత్యేక దర్శనం కల్పించామన్నారు. ఈ పూజా కార్యక్రమాలు ఆలయ ప్రధాన అర్చకులు హరిప్రవీణ్, కర్ణాటక నుండి కౌస్తుభ, తిరుమల నుండి కశ్యపు, రాఘవ అర్చకులతో కలిసి నిర్వహించారని తెలిపారు.

## ప్రభుత్వ ఉద్యోగికి పదవి విరమణ తప్పనిసరి



లక్కిరెడ్డిపల్లె,మే 31,ప్రభాతవార్త:
ప్రభుత్వ ఉద్యోగికి పదవి విరమణ తప్పని సరిగా ఉంటుందని ఎంఈఓ చక్రేనాయక్ పేర్కొన్నారు.లక్కిరెడ్డిపల్లె ఉర్దూ ప్రాదమిక పాఠశాలలో పనిచేస్తున్న ఫిరోజ్ ఆలీఖాన్ శుక్రవారం పదవి విరమణ పొందారు.ఈ వీడ్కోల కార్యక్రమానికి ముఖ్య అతిధిగా ఆయన హాజరయ్యారు.ఫైరోజ్‌ఆలీఖాన్ ఘనంగా సన్మానించారు.ఈ సందర్భంగా ఆలీఖాన్ గురించి ఉపాద్యాయ జీవిత విశేశాలు గురించి కొనియాడారు.అనంతరం అన్ని ఉపాద్యాయ సంఘాలు ఫైరోజ్‌ఆలీఖాన్ ను సన్మానించారు.ఈ కార్యక్రమంలో ఆపస్ యూనియన్ జిల్లా అధ్యక్షుడు నరసింహులు,వెంకటేశ్వర్లు ఉపాద్యాయులు పాల్గొన్నారు.

## ప్రజాసేవకే అంకితమైన వెటర్నరీ సబార్డినేటర్ ఏడి విశ్వేశ్వర్‌రెడ్డి

నిమ్మనపల్లె, మే 31 ప్రభాతవార్త :



ప్రజాసేవే తమ కర్తవ్యంగా రాత్రిబవళ్ళు తేడా లేకుండా మండల వాసులకు ఎల్లవేలలా అందుబాటులో ఉండి ప్రజాసేవ చేసి నేడు పదవీవిరమణ చేస్తున్న ప్రేమలత, వేణుగోపాల్‌రెడ్డికి ఘనంగా సన్మాన సభ ఘనంగా ఏర్పాటుచేసినట్లు ఏడి విశ్వేశ్వర్‌రెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమాన్ని శుక్రవారం స్థానిక నిమ్మనపల్లె పశువైద్యశాలలో ఘనంగా జరిగింది. భార్యభర్తలను ఏడి విశ్వేశ్వరరెడ్డి దుశ్సావలతో సన్మానించారు. ఈకార్యక్రమంలో పశువైద్యాధికారులు శ్రీకాంత్‌రెడ్డి, కళ్యాణ్, సురేంద్రరెడ్డి, జగన్‌మోహన్,లారన్, చంద్రకళ, సిబ్బంది ప్రతాప్, మునేంద్ర, తవళం మల్లి, భూదేవి, శ్రీలత, శిరీష, రెడ్డప్ప, రెడ్డివారిపల్లె మల్లికార్జున తదితరులు పాల్గొన్నారు.

## రైతులకు వేరుశెనగకాయలు పంపిణీ

నిమ్మనపల్లె, మే 31 ప్రభాతవార్త :
మండలంలోని పది గ్రామ పంచాయితీలోని 12 ఆర్‌బికే కేంద్రాల ద్వారా ప్రభుత్వం సబ్సిడీతో వేరుశెనగ కాయలు పర్మిట్లు పొందిన రైతులకు పంపిణీ చేయనున్నట్లు ఏఓ మురళీ మోహన్ తెలిపారు. మండాలానికి 1100క్వింటాళ్ళ నారాయణ, కె-6 500క్వింటాళ్ళు కాయలు పంపిణీకి సిద్దంగా ఉన్నట్లు ఇదివరకే పర్మిట్లు పొందిన రైతులకు సబ్సిడీ పోనూ 30కిలోలు రూ.1746 నారనాయణ, కె6 రూ.1710చొప్పున పంపిణీ చేయనున్నట్లు ఆయన తెలిపారు.

## ఊహల పల్లకిలో మండల, గ్రామస్థాయి ఇరుపార్టీ నాయకులు కౌంటింగ్ వరకు నిద్రలేని రాత్రులే

నిమ్మనపల్లె, మే 31 ప్రభాతవార్త :
సార్వత్రిక ఎన్నికలు ముగిసాయి. ఫలితాల కోసం ఎంతో మంది వివిధ పార్టీల మండల, గ్రామ స్థాయి నాయకులు ఎన్నికల ఫలితాలు కోసం ఏ పార్టీ వైపు ప్రజల తీర్పు ఉందని ఎంతో మంది నిద్రలు లేని రాత్రులు గడుపుతున్నారు. మన ఓట్లు ఎన్ని, అవతలవారి ఓట్లు ఎన్ని అనే లెక్క చొరవతో గ్రామ, మండల స్థాయి నాయకులు లెక్కలు వేసుకొంటూ ఊహాల పల్లకిలో సాగుతున్నారు. ఇప్పటివరకు సమగ్రంగా ఎంత మెజార్టీ వస్తుందోనంటూ మండల నాయకులు, గ్రామ నాయకులు చెప్పలేకపోతున్నారు. గ్రామాల్లో ఓటర్లకు అందించిన తాయిలాలు ఏ మాత్రం పనిచేస్తాయోనని తెలియక నియోజకవర్గ అభ్యర్థులకు ఏమీ చెప్పలేక మిండికుండిపోయారు. ఏది ఏమైనా జూన్ 4వరకు సందిగ్దం విడవదు.

## జాబ్ మేళాకు విశేష స్పందన

రైల్వే కోడూరు మే 31 ప్రభాతవార్త....
రైల్వే కోడూరు పట్టణంలోని శ్రీ సాయి డిగ్రీ కళాశాలలో శుక్రవారం నిర్వహించిన మ్యాజిక్ బస్సు ఇండియా ఫౌండేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన జాబ్ మేళా కార్యక్రమానికి విశేష స్పందన లభించిందని ప్రిన్సిపాల్ ముత్యాల పెంచలయ్య తెలిపారు. ఈ సందర్భంగా ఎంపికైన అభ్యర్థులకు ద్రువ పత్రాలను అందజేశారు. ఈ సందర్భంగా ముత్యాల పెంచలయ్య మాట్లాడుతూ కళాశాలలో 72 మంది నిరుద్యోగులు హాజరుకాగా అందులో 30 మంది ఎంపికైనట్లు ఆయన తెలిపారు. ఇటీవల కాలంలో సాయి డిగ్రీ కళాశాల నందు క్యాంపస్ ద్వారా ఉద్యోగుల మేళా ద్వారా ఎంతోమంది తమ భవిష్యత్తుకు బంగారు బాటలు వేసుకుంటున్నారని అన్నారు. స్వశక్తితో ఉన్నత స్థాయి కి చేరుకో వచ్చుని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమం కెరీర్ స్కూల్, ఆశించర్ ద్వారా ఎంపిక కార్యక్రమాన్ని నిర్వహించామని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో కళాశాల డైరెక్టర్ శ్రీనివాసులు, కళాకాల సిబ్బంది పాల్గొన్నారు.



# ఆర్టీసీ ఆదాయంలో మదనపల్లె -1 ఆదర్శం

పీలేరు, మే 31 ప్రభాతవార్తః
ప్రజా రవాణా సంస్థ ఆదాయాభివద్దిలో మదనపల్లె-1 డిపో జిల్లాకు ఆదర్శంగా ఉందని అన్నమయ్య జిల్లాప్రజారవాణా శాఖాధికారి రాము అన్నారు. శుక్రవారం ఆయన పీలేరు డిపోను ఆకస్మికంగా తనికీ చేశారు. ఇందులో భాగంగా ఆర్టీసీ కార్గోకార్యాలయంను తనిఖీచేసి ఆదాయం పెంచేందుకు సలహాలు సూచనలు చేశారు. అనంతరం బస్టాండు పరిసరాలను తనిఖీచేశారు. వర్షాలు సందర్భంగా బస్టాండులోని నీటి నిల్వ సమస్యగురించి డిపోమేనేజరు బండ్లకుమార్‌ను అడిగి తెలుసుకున్నారు. ఈసందర్భంగా మీడియాతో ఆర్‌ఎం మాట్లాడుతూ పాత బస్సుల స్థానంలో జిల్లాకు 56 కొత్త బస్సులు మంజూరైయ్యారని తెలిపారు. మరో 40 అద్దె బస్సులు కూడా ప్రజా రవాణా సంస్థ కేటాయించిందని చెప్పారు. ఇందులో పీలేరు ఆర్టీసీ డిపోకు 9 ఎక్స్‌ప్రెస్ సర్వీసులు కేటాయించడం జరిగిందన్నారు. ప్రస్తుతం ప్రజా రవాణా సంస్థకు ఆదాయం అందించడంలో ఈపీకే, ఓఆర్ సాధనలో అన్నమయ్య జిల్లా 12వ స్థానంలో ఉన్నట్లు చెప్పారు. అదేవిధంగా గ్రామీణ బస్సు సర్వీసుల ద్వారా అధిక ఆదాయం అందించడంలో పీలేరు డిపో అందరికీ ఆదర్శంగా ఉందని పేర్కొన్నారు. అనంతరం డిపో కార్యాలయం వద్ద జరిగిన కండెక్టర్లు కె.నాగరాజు, ఈ.రెడ్డెప్ప నాయుడు, ఎస్. మధుసూదన్ పదవీ విరమణ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా హాజరై వారికి విలువైన సందేశాన్ని అందించి బహుమతి అందజేశారు.



ఈకార్యక్రమంలో డిపో మేనేజరు బండ్లకుమార్, సీఐ సుబ్బమ్మ, యూనియన్ నాయకులు,పీఎస్‌ఎం రాజు, లక్ష్మయ్య, రమణ, చంద్ర, బాబు, యల్లయ్య, ఇతర నాయకులు ప్రజా రవాణా సంస్థ ఉద్యోగులు పదవీవిరమణ పొందుతున్న ఉద్యోగుల కుటుంబ సభ్యులు బంధువులు పాల్గొన్నారు.

# శ్రమిస్తే సైజ్...జీరో లేకుంటే లైఫ్..జీరో

మదనపల్లె, ప్రభాతవార్త :
మనుషుల్లో జీవనశైలితో పాటు తీసుకునే ఆహారంలో కూడా మార్పులు చోటు చేసుకుంటున్నాయి. తద్వారా ఆరోగ్యానికి చేటు ఏర్పడుతోంది. కొంతమంది వ్యాయామం చేసి పోషకాహారాలు తీసుకొని దేహాన్ని ఆరోగ్యంగా ఉంచుకుంటున్నారు. మరి కొందరు వ్యాయామం చేస్తూ పోషకాహారాలను వదిలేసి నోరూరించే పదార్థాలను తింటూ ఆనర్థాలకు గురవుతున్నారు. దీంతో వ్యాయామం చేసినా దాని ఫలితాలు మాత్రం ఉండడం లేదు. నోరూరించే అన్ని పదార్థాలు మితిమించి తిని ఊబకాయంతో దేహాన్ని పెంచుకుంటూ ఇబ్బందులు పడుతుంటారు. ఆరోగ్యాన్ని పెంచే పప్పుదినుసలు, చిరుధాన్యాలను మాత్రం వదిలేస్తున్నారు. నూనెలు ఎక్కువగా ఉండే పదార్థాలు తీసుకొని ఆనారోగ్యానికి గురవుతూ ఉబకాయలుగా మారి చిన్న వసుసులోనే ప్రాణాలమీదికి తెచ్చుకుంటున్నారు. చిన్నపిల్లాడు మొదలు యువతి, యువకులు, వృద్దులు, మహిళలు నేడు ఎంతో మంది ఊబకాయంతో ఇబ్బందులు పడుతున్నారు. మారుతున్న ఆధునిక జీవిన్శైలి విధానాల వల్ల ప్రజల్లో సరైన అవగాహన లేకపోవడంతో అహారపు అలవాట్లల్లో విపరీతమైన ధోరణి ఏర్పడి ఊబకాయంతో భాదపడే వారి సంఖ్య నానాటికి పెరిగిపోతోంది. ఈ సమస్యతో పట్టణంలో ఎంతో మంది భాదపడుతున్నారు. పిల్లల నుంచి పెద్దల వరకు స్త్రీ, పురుషుల అన్న తేదా లేకుండా ఈ ఊబకాయం వేధిస్తోంది. దీని వల్ల పర్తపోటు, మధుమోహం, హృద్రోగం, శ్వాసకోశ సంబంధ సమస్యలతో తరచూ ఆనారోగ్యానికి గురవుతున్నారు. ఈ అనారోగ్య సమస్య నుంచి ఉపశమనం పొందేందుకు వైద్యం చేయించుకుంటూనే వైద్యుల సూచన మేరకు ఆనేక మంది క్రమం తప్పకుండా వ్యాయామం చేస్తూ, ఆహార నియమాలు పాటిస్తున్నారు. ఈ వ్యాయామం ఎలా చేయాలా ఆహారం ఎలా తీసుకోవాలో తెలియక శరీరంలో ఉన్న కాస్త శక్తినీ కొంత మంది కోల్పోతూ నిస్సత్తువుకు గురవుతూ కొత్త సమస్యను కొని తెచ్చుకుంటున్న వారి సంఖ్య అధికంగా ఉంది. ఈ వ్యాధి తగ్గాలని ఆసుపత్రుల చుట్టూ తిరుగుతున్నారు.



### వ్యాయామం ఎవరు చేయాలంటే....

క్వారీల్లో రాళ్ళు, గోతులు తవ్వేవారు. కాయకష్టం చేసే వ్యవసాయ కూలీలు, రైతులు ఇలా నిత్యం శారీరక శ్రమ చేసే వారు తప్ప తేలికపాటి పనులు చేసే వార, నీడపట్టున ఉండి ఉద్యోగాలు చేసేవారు. ఎలాంటి శారీరక శ్రమ లేకుండా కూర్చుని పని చేసేవారు. ఆరోగ్యాన్ని కాపాడుకోవాలంటే ప్రతి రోజూ కనీసం 30నిమిషాలపైన వ్యాయామం చేయాలి, ఆ వ్యాయామాలు తగుమాత్రం చేయాలి. అలా అని అతిగా చేస్తే ప్రమాదం పొంచి ఉంది.వేళా పాలా లేకుండా ఆహారం తీసుకున్నా కూడా ఊబకాయానికి గురవుతారని వైద్యులు చెబుతున్నారు. ముఖ్యంగా పిజ్జాలు, బర గ్గర్లు, జింక్‌ఫుడ్స్, గోబిమంజూరి, మసాల పూరి, కూల్‌డ్రింక్స్ అధిక కొవ్వు పదార్‌తలు ఎక్కువ నూనెలతో తయారు చేసే పలావు, ఇతర బిర్యానీలు, మాంసాహార పదార్థాలు తింటే కూడా ఊబకాయానాకి గురవుతారు. ఇది ప్రమదానికి దారితీస్తుంది.

### ఆహార నియమాలు పాటించాలి....

నిత్యం మనం తీసుకునే ఆహారంలో పోషక విలువలు విరివిగా ఉండేలా చూసుకోవాలి అప్పుడే ఆరోగ్యం నిలకడగా ఉంటుంది. మనిషి పుష్టిగా, కండపుష్టి కలిగి, ఆరోగ్యంగా ఉండాలంటే కొవ్వుపదార్థాలు తగ్గించాలి, ఆహారపదార్థాల్లో రాగులు, సజ్జలు, జొన్నలు, వంటి పదార్థాలతో వంటలు తీసుకోవాలి. ఇవి శరీరానికి అవసరమైన ప్రోటీలు ఇస్తూ శక్తిని అందిస్తాయి. ఉదయం ఇడ్లీ, రొట్టె, రాగిజావ, గ్లాసుపాలు వంటివి విధిగా తీసుకోవాలి. మద్యాహ్నం అన్నం, పప్పు, పెరుగు, మజ్జిగ వీటితో పాటు ఏదైనా ఒక పండును తీసుకోవాలి. రాత్రి సమయాల్లో సమతుల్యమైన ఆహారం తినాలని డాక్టర్లు సూచిస్తున్నారు. ఇలాంటి ఆహారంలో ఒక్క పూట ఆకుకూరలతో వండిని పదార్థాలు భూజించాలని తెలిపారు. పాలు, ఆకుకూరలు, చిన్నసైజు చేపలు, వంటి వాటిలో మంచి పోషకాలు లభ్యం అవుతాయి. కాలేయం, గుడ్లు, చేపలు, పప్పులు వంటివి తింటే శరీరానికి ఇనుము(ఐరన్) ఎక్కువగా సమకూరుతుంది. వీటిని తగినంత మోతాదులో తీసుకోవడం మంచిదంటున్నారు వైద్యులు. వీటితో పాటు నీటిని ఎక్కువగా తాగితే కడుపు నిండుగా ఉండి వితాహారాన్ని తీసుకోగలరు. ఫలితంగా ఊబకాయం బారిన పడకుండా కాపాడుకోవచ్చు.ఇప్పటికే ఊబకాయంతో బాదపడేవారు కూడా ఈ జాగ్రత్తలు పాటిస్తే ఆ సమస్య నుంచి బయటపడుతారు. కాల్షియం లోపిస్తే శరీరంలోని ఎముకలు గుల్లబారి అవి పటుత్వం కోల్పోయి పుటుక్కున విరిగే ప్రమాదం ఉంటుంది. ఇప్పటికే ఊబకాయం ఉన్న వారు ఈ జాగ్రులు పాటిస్తే ఆ సమస్య నుంచి బయట పడవచ్చునని వైద్యనిపుణులు సూచిస్తున్నారు. ఎదుగుదలకు, కండపుష్టికి విధిగా కాల్షియం అవసరం ఇది ప్రధాన పాత్ర పోషిస్తుందని అందరికి తెలిసిన విషయమే.వాటితో పాటు విటమిన్ బి, సిలతో పాటు అయోడిన్ ఆరోగ్యానికికొన్ని సమస్యల నుంచి దూరం చేస్తుంది. ఐరన్‌లోపం ఉన్న వ్యక్తుల్లో రక్తహీనత, రక్తం ఎర్రగా కనిపించేందుకు దోహదపడే హిమోగ్లోబిన్ కూడా తక్కువగా ఉంటుంది. ఊబకాయంతో భాదపడుతున్న యువతీ, యువకులు సైజ్ జీరో కోసం పరితపిస్తూ అతిగా వ్యాయామం చేస్తూ తగిన విధంగా ఆహారం తీసుకోకపోవడం వల్ల మరిన్ని ఆరోగ్య సమస్యలు కొని తెచ్చుకొంటున్నారని కూడా వైద్యులు బాహాటంగా చెబుతున్నారు. ఈ క్రమంలో కొందరు ప్రాణాలమీదికి కూడా తెచ్చుకుంటున్నారని తెలిపారు. ఏది ఏమైనా వ్యాయామం ఒక్కటే ముఖ్యం కాదు..వాటితో పాటు పోషకవిలువలు కలిగిన ఆహారం కూడా ముఖ్యమేనని డాక్టర్లు చెప్పుతున్నారు.

- వ్యాయామం తగినంతే చాలు
- మేలు చేసే పోషకాహారం తీసుకోవాలి
- కొవ్వు నూనె పదార్థాలతో ఆనర్థం

# మొహాన్ని మెరిపిస్తాయి !

చర్మం ప్రకాశ వంతంగా మార డానికి.. ముఖవర్చస్సు మరింతగా ఇనుమడించడానికి ఫేషియల్స్ వేసుకోవడం సహజం అయితే వాటితో పాటు అప్పుడప్పుడూ ఫేస్ పీల్స్ కూడా వేసుకుంటూ ఉండాలి. అయితే ఫేస్ పీల్స్ అనగానే.. పార్లర్‌కే వెళ్లక్కర్లేదు. ఇంట్లో లభ్యమయ్యే పదార్థాలను ఉపయోగించే అద్భుతమైన ఫేస్ పీల్స్ తయారుచేసుకుని, ముఖానికి వేసుకోవచ్చు. మరి, ఆ పదార్థాలేంటి తెలుసుకుందాం..



**కీరాదోస..** అరకప్పు కీరాదోస గుజ్జు తీసుకుని అందులో కోడిగుడ్డులోని తెల్లసొన, చెంచా నిమ్మరసం వేసి బాగా కలపాలి. ఈ మిశ్రమాన్ని ముఖానికి ప్యాక్‌లా వేసుకుని 20 నిమిషాలు ఆరనివ్వాలి. తర్వాత గోరువెచ్చని నీటితో ముఖాన్ని శుభ్రం చేసుకోవాలి. ఇందులో ఉన్న కీరాదోస.. పిగ్మెంటేషన్ సమస్యను తగ్గించడంతో పాటు ముడతలు, సన్నని గీతలు వంటివి కూడా తగ్గుముఖం పట్టేలా చేస్తుంది.

**ఫైనాపిల్ /బొప్పాయి..** అరకప్పు ఫైనాపిల్ ముక్కలు, పావు కప్పు బొప్పాయి ముక్కలు తీసుకుని మెత్తని పేస్టులా చేసుకోవాలి. తర్వాత అందులో అరచెంచా ఆర్గానిక్ తేనె వేసి బాగా కలపాలి. ఈ మిశ్రమాన్ని ముఖానికి మాస్క్‌లా వేసుకుని 20 నిమిషాలు ఆరనివ్వాలి. తర్వాత గోరువెచ్చని నీటితో ఓసారి, చల్లని నీటితో మరోసారి ముఖాన్ని శుభ్రం చేసుకుని పొడి వస్త్రంతో తుడుచు కోవాలి.

**ఓట్స్‌తో..** బాగా గిలక్కొట్టిన కోడిగుడ్డులోని తెల్లసొనలో మెత్తగా చేసుకున్న అరచెంచా అవకాడో, రెండు చెంచాల తేనె వేసి బాగా కలపాలి. ఈ మిశ్రమానినన ముఖానికి ప్యాక్‌లా అప్లై చేయాలి. 20 నిమిషాలు ఆరనిచ్చి తర్వాత గోరువెచ్చని నీటితో శుభ్రం చేసుకోవాలి. ఈ మాస్క్ వేసుకోవడం వల్ల చర్మంపై ఉండే బ్లాక్‌హెడ్స్ సులభంగా తొలగిపోతాయి.

**అవకాడోతో..** బాగా గిలక్కొట్టిన కోడిగుడ్డులోని తెల్లసొనలో మెత్తగా చేసుకున్న అరచెంచా అవకాడో, రెండు చెంచాల తేనె వేసి బాగా కలపాలి. ఈ మిశ్రమాన్ని ముఖానికి ప్యాక్‌లా అప్లై చేయాలి. 20 నిమిసాలు ఆరనిచ్చి తర్వాత గోరువెచ్చని నీటితో శుభ్రం చేసుకోవాలి. ఈ మాస్క్ చర్మంలోని తేమని అధిక సమయ నిలిపి ఉంచడానికి బాగా తోడ్పడుతుంది. ఫేస్ పీల్స్ వేసుకున్న తర్వాత ఎండలోకి వెళ్లే ముందు సన్‌స్క్రీన్ లోషన్ విధిగా రాసుకోవాలి. లేదంటే ట్యాన్ సమస్య బారిన పడే అవకాశాలు ఎక్కువ.

# 'నేరేడు కాపు ఆలస్యం

## ఆరోగ్యానికి మేలు చేస్తున ఆల్లనేరేడు

## కిలో రూ.250లు

ప్రభాతవార్త :
మామూలుగా అల్లనేరేడు కాయలు మే మాసంలోనే మార్కెట్‌లో అందుబాటులో ఉంటాయి. ఈ ఏడాది కొన్ని ప్రకృతి కారణాల వల్ల దిగుబడి నెలరోజులు ఆలస్యం అవుతోంది. మామూలుగా అల్లనేరేడుకాయలు మే రెండవ వారంలోనే మార్కెట్‌లోకి రైతులు, వ్యాపారులు అమ్మకానికి ఉంచుతారు. ఇప్పటి వరకు మార్కెట్‌లోకి అరకొరగానే కాయలు అమ్మకానికి వస్తున్నాయి. మండల కేంద్రంలో ఈ పండ్లు ఇతర పట్టణాలకు భారీగా ఎగుమతులు అవుతుంటాయి. ఇక్కడ నుండి బెంగుళూరు, చెన్నై, విజయవాడ, గుంటూరు. మదనపల్లె పట్టణాలకు ప్రతి ఏటా బస్సులు, వాహనాల్లో తరలిస్తారు. ఈసారి తంబళ్లపల్లె, కురబలకోట, పెద్దమండ్యం, పెద్దమండ్యం, బి.కొత్తకోట, మొలకలచెరువు ప్రాంతాల్లో రైతులు సాగుచేసిన అల్లనేరేడు చెట్లు నెలరోజులు ఆలస్యంగా పూత, కాయలు కాయడం జరిగింది. దీని వల్ల ఇప్పటికే పెద్దఎత్తున ప్రారంభం కావాల్సిన అల్లనేరేడు వ్యాపారం నత్తనడకన కొనసాగుతొంది. పిటిఎం బస్టాండు నుంచి వందల కేజీల సంఖ్యలో రైతులు అల్లనేరేడు కాయలను బుట్టల్లో తీసుకువచ్చేవారు. గత ఏడాదే వ్యాపారులు రైతుల వద్ద అల్లనేరేడు చెట్లునుకొనుగోలు చేసినా ఇప్పుడిప్పుడే కాయలు వస్తుండడంతో మార్కెట్‌కు తీసుకువస్తున్నారు. ఈ ఏడాది కొన్ని ప్రకృతి వైఫరిత్యాల కారణంగా దిగుబడి ఆలస్యంగా వస్తొందని హార్టికల్చర్ అధికారులు చెబుతున్నారు. పూసిన పూత రాలిపోవడం వల్ల కాయలు ఆలస్యంగా కాయడం జరుగుతోందని అధికారులు తేల్చుతున్నారు. గతనెలలోనే ప్రారంభం కావాల్సిన మార్కెట్ 20రోజులు ఆలస్యంగా కొనసాగుతుండడంతో వ్యాపారులు కూడా నష్టపోవాల్సి వస్తొంది

**పాస్‌పోర్ట్ పోయినది**

దేరంగుల రాణి భర్త దేరంగుల రాజ అడ్రస్ 1-11-1 బింగి వాండ్లపల్లి, తిమ్మసముద్రం (వి&పో) టి .సుండుపల్లి (మం) అన్నమయ్య జిల్లా, ఏ.పీ., టి.సుండుపల్లె నుండి తిమ్మసముద్రంకు, ఆటో లో ప్రయాణిస్తుండగా నా ఆటో పోయినది నెం: X8046398 దొరికిన వారు పై అడ్రసు తెలుపగలరు

# విధి నిర్వహణలో భాగంగా బద్వేలు సబ్ జైలు తనిఖీ

బద్వేలు లీగల్, మే 31 ప్రభాతవార్త : మండల లీగల్ సర్వీస్ కమిటీ, బద్వేలు ఛైర్ పర్సన్ మరియు సీనియర్ సివిల్ జడ్జి వై.జె.పద్మశ్రీ విధి నిర్వహణలో భాగంగా శుక్రవారం సాయంత్రం 5 గంటల ప్రాంతంలో బద్వేలు సబ్ జైలును తనిఖీ నిమిత్తమై సందర్శించడం జరిగినది. ఈ సందర్భంగా ఆమె అక్కడ ఖైదీలను కలుసుకొని వారి యొక్క స్థితిగతులను మరియు వారికి అవసరమైన మరియు ప్రభుత్వ పరంగా కలుగచేసిన వసతులను, ఆహార వ్యవహారాదులు మొదలగు వాటిని స్వయంగా తెలుసుకొని వారికి తగిన సూచనలు, సలహాలు ఇవ్వడమేగాక వారికి జైలు జీవితానంతరం గడుపవలసిన జీవితం యొక్క ఆవశ్యకతను కూడా తెలియజేసి ఇంకనూ మెరుగైన సేవలు వగైరాల గురించి అక్కడి జైలు అధికారులకు తగిన సూచనలు ఇవ్వడమేగాక ఎప్పటికప్పుడు ఖైదీల స్థితిగతులను, వారి యొక్క యోగ క్షేమాలను క్రమం తప్పక చూస్తూ వారి యొక్క మానసిక వికాసానికి పాటుపడాలని మరియు నేర రహిత జీవితానికి అలవాటుపడేలా తగు చర్యలు గైకొనాలని సబ్ జైలర్ శ్రీహరికి తగు సూచనలు ఇస్తూ ఇప్పటి వరకూ ఉన్నట్టి సదుపాయముల పట్ల సంతృప్తి వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో పలువురు సబ్ జైలు అధికారులు, పోలీసు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



**సూచనలు ఇస్తున్న మండల లీగల్ సర్వీస్ కమిటీ, బద్వేలు ఛైర్మెన్ మరియు సీనియర్ సివిల్ జడ్జి వై.జె.పద్మశ్రీ.**

# నేడు శ్రీ హనుమాన్ జయంతి ఉత్సవాలు

దువ్వూరు, మే 31, ప్రభాతవార్త: దువ్వూరుకు సమీపంలోని పాత దువ్వూరులో వెలిసి ఉన్న శ్రీ సీతారామాంజనేయ స్వామి ఆలయం నందు శనివారం శ్రీ హనుమాన్ జయంతి ఉత్సవాలు వైభవంగానిర్వహిస్తున్నట్లు ఆలయ కమిటీ సభ్యులు తెలిపారు. ఉదయం 7గంటలకు ఆంజనేయ స్వామి వారికి పంచామృతాభిషేకం, ఆకుపూజ, గణపతి హోమం, శ్రీరామ హోమము,పూర్ణాహుతి, మంగళహారతి, మంత్రపుష్పము తదితర పూజా కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. పాత దువ్వూరులోని వీరాంజనేయ స్వామి దేవస్థానమును శ్రీజనమేజయుడు సుమారు 5000సంవత్సరముల క్రిందట ప్రతిష్టింపబడి అనేక పూజా కార్యక్రమాలు అందుకుంటున్నదని, ప్రస్తుతం భక్తుల సహకారంతో హనుమాన్ జయంతిఉత్సవాలు జరుపుతున్నామని మండలంలోని భక్తులందరూ పాల్గొనాలని కోరారు. అలాగే అన్నదాన కార్యక్రమం కూడ ఏర్పాటుచేశామన్నారు.



# ఈ ఏడాది ఖరీఫ్ కు నాణ్యమైన విత్తనకాయ లనే అందజేస్తున్నాం
## అన్నమయ్య జిల్లా జేడీ చంద్రనాయక్



లక్కిరెడ్డిపల్లె, మే 31,ప్రభాతవార్త:
ఏడాది ఖరీఫ్ చీరలకు నాణ్యతమైన విత్తన కాలనీ రైతులకు అందజేస్తున్నామని అన్నమయ్య జిల్లా జెడి చంద్ర నాయక్ పేర్కొన్నారు శుక్రవారం మండలంలోని అనంతపురం చౌటుపల్లి రైతు భరోసా కేంద్రాన్ని ఆయన పరిశీలించి రైతులకు వితరకాయలు పంపిణీ చేశారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎరువులు ఇతర కాయలు,సిద్ధం చేశామని ఆయన తెలియజేశారు కె.నారాయణ కదిరి లేపాక్షి రకాలు అందుబాటులో ఉన్నాయని రైతులకు ఇష్టం వచ్చిన ఇతర కాయలు తీసుకోవచ్చు అన్నారు.విత్తనాలల్లో 74% నాణ్యత ఉండాలని అందుకు తగ్గిన విత్తనాలు ఇవ్వాలన్నారు ఏడాది 55300 కింటాలు వేరేశనగ 5010 జిలకలు 45 మెట్రిక్ టన్నుల ఎరువులు అందుబాటులో ఉన్నాయన్నారు.రైతులు ఈ ఖరీఫ్ కు అన్నీ సధ్యనం చేసుకోవచ్చన్నారు.ఈ కార్యక్రమంలో ఏవో బాబురావు అగ్రికల్ అసిస్టెంట్ ఏఏవో నాగరాజు రైతులు పాల్గొన్నారు.

# ఎలక్షన్ కమిషన్ ఆదేశాలు అతిక్రమిస్తే కఠిన చర్యలు తప్పవు

**మూడంచెల భద్రత నడుమ పోలీసు నిఘా నీడలో కౌంటింగ్**
**కౌంటింగ్ రోజు ప్రజలు ప్రశాంత వాతావరణంలో గడపండి**
**స్పెషల్ డీఎస్పీ మోహన్‌రావు**



కేవి.పల్లె , మే 31 ప్రభాతవార్తః మే 13న జరిగిన సార్వత్రిక ఎన్నికలు దష్ట్యా వచ్చే నెల 4వ తేదీన రాయచోటిలోని సాయి ఇంజినీరింగ్ కళాశాలలో కౌంటింగ్ జరగనున్నసందర్భంగా అభ్యర్థులు ఐడీ కార్డు కలిగిన కౌంటింగ్ ఏజెంట్లు తప్ప మరెవ్వరు రాయచోటికి వెళ్లకూడదని రాయచోటి స్పెషల్ డీఎస్పీ మోహన్‌రావు అన్నారు. స్థానిక పోలీసు స్టేషన్ ఆవరణలో వచ్చే నెల 4న రాయచోటిలో జరిగే ఎన్నికల ఫలితాలపై రాజకీయ పార్టీ నాయకులకు కార్యకర్తలు సలహాలు సూచనలు తెలియజేశారు. 4వతేదీ

ఫలితాలు వెలువడుతున్న తరుణంలో రాష్ట్ర వ్యాప్తంగా 144 సెక్షన్ అమలు, సీఆర్, పీసీ మరియు 30 పోలీసు యాక్ట అమలులో ఉన్నందున సాధారణ పౌరులకు అనుమతి లేదన్నారు. ఒక చోట గుంపులు గుంపులుగా గుమికూడడం లాంటివి చట్టవిరుద్ధమన్నారు. ఎన్నికల కమిషన్ ఆదేశాలతో పోలీస్ బందోబస్తు నడుమ కట్టుదిట్టమైన భద్రతతో కౌంటింగ్ జరుగుతుందన్నారు. అభ్యర్థులు కౌంటింగ్ ఏజెంట్ల వాహనాలు ఎక్కడ అనుమతిస్తే అక్కడే పార్కింగ్ చేస్తే వాహనాలను పోలీసు స్టేషన్ తరలిస్తామన్నారు. 4న ఫలితాలు వెలువడిన తరువాత పోలీసు వారి అనుమతులు లేకుండా విజయోత్సవ ర్యాలీలు బాణా సంచా తయారుచేయడం విక్రయించడం కాల్చడం లాంటి శాంతి భద్రతలకు విఘాతం కల్పిస్తే శిక్షార్హులు అవుతారని హెచ్చరించారు. లాడ్జీలలో ఉండటం, మద్యపానంసేవించడం విందులు, వినోదాలకు అనుమతులు లేవన్నారు. శాంతిభద్రతలకు విఘాతం కల్పించకుండా పూర్తిగా పోలీసువారికి సహకరించాలని పలు పార్టీ నాయకులకు, కార్యకర్తలకు సూచనలిచ్చారు. ఈకార్యక్రమంలో సీఐ శ్రీనివాసులు, కేవి.పల్లె ఎస్సై రహీముల్లా, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

# వైభవంగా ప్రారంభమైన హనుమాన్ జయంతి వేడుకలు

బద్వేలు అర్బన్ , మే 31 ( ప్రభాతవార్త):
బద్వేలు పట్టణంలోని సిద్దవటం రోడ్డులోని శ్రీ మహాలక్ష్మి గోదాదేవి హితశ్రీ వెంకటేశ్వర స్వామి అభయాంజనేయ స్వామి దేవాలయంలో శుక్రవారం నుంచి వైభవంగా హనుమాన్ జయంతి వేడుకలుప్రారంభమయ్యాయి. ఇందులో భాగంగా ఆలయంలో వైభవంగా వివిధ రకాల ప్రత్యేక ద్రవ్యాలతో వేద పండితులువీరేశాచార్యుల్యు, మురళిశర్మల ఆధ్వర్యంలో అభిషేకం కార్యక్రమం నిర్వహించారు. అంతకుముందుగా హనుమాన్ జయంతి సందర్భంగా ఆలయాన్ని సర్వాంగ సుందరంగా తీర్చిదిద్దారు. అంతేగాక భక్తులకు ఎలాంటి అసౌకర్యంలేకుండా ఏర్పాట్లను పూర్తి చేశారు. చివరిరోజు శనివారం నిర్వహించే వేడుకలు అంగరంగ వైభవంగా నిర్వహించేందుకుఆలయకమిటి వారు తగు ఏర్పాట్లు చేశారు.



# హనుమాన్ శోభాయాత్రను విజయవంతం చేయండి

పులివెందుల రూరల్, మే 31, ప్రభాతవార్త ః
శ్రీరామదూత చిరంజీవి హనుమాన్ జన్మదినోత్సం సందర్భంగా జూన్ 1వ తేదీన పులివెందులలో హిందూ ఐక్యవేదిక ఆధ్వర్యంలో నిర్వహించే హనుమాన్ శోభాయాత్రను విజయవంతం చేయాలని హిందూ ఐక్యవేదిక సభ్యులు కోరారు. ఈ సందర్భంగా ఐక్యవేదిక సభ్యులు మాట్లాడుతూ శోభాయాత్ర శనివారం సాయంత్రం 4.00గంటలకు నూతన ఆర్టీసీ బస్టాండు పక్కన ఉన్న ఆంజనేయస్వామి దేవస్థానం నుండి పూలంగళ్ల మీదుగా పాతబస్టాండు వరకు సాగుతుందన్నారు. ప్రజలందరూ రాజకీయ పార్టీలకు అతీతంగా చెయ్యి చెయ్యి కలిపి ఈ కార్యక్రమంలో పాల్గొని హనుమాన్ శోభాయాత్రను విజయవంతం చేయాలని వారు కోరారు.

- పడమటి ఆంజనేయస్వామి ఆలయంలో ః పాతమార్కెట్‌లోని పడమటి ఆంజనేయస్వామి ఆలయంలో శనివారం హనుమాన్ జన్మదినోత్సవ వేడుకలు నిర్వహించనున్నట్లు నిర్వాహకులు తెలిపారు. ఆలయంలో ప్రత్యేక పూజలు, మధ్యాహ్నం నుండి భక్తులకు అన్నదాన కార్యక్రమం, సాయంత్రం ఊరేగింపు ఉంటుందని తెలిపారు. భక్తులు పాల్గొని ఈ కార్యక్రమాలను విజయవంతం చేయాలని నిర్వాహకులు కోరారు. తూర్పు ఆంజనేయస్వామి, కొత్త బస్టాండు వద్ద ఉన్న ఆంజనేయస్వామి ఆలయంతో పాటు కె.వెలమవారిపల్లెలోని ఆంజనేయస్వామి ఆలయాల్లో జయంతి ఉత్సవాలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని పూజా కార్యక్రమాలు నిర్వహించి తీర్థ ప్రసాదాలు స్వీకరించాలని, అన్నప్రసాద కార్యక్రమాన్ని దిగ్విజయం చేయాలని నిర్వాహకులు కోరారు.

# ఇసుక టిప్పర్స్ స్వాధీనం కేసు నమోదు

లక్కిరెడ్డిపల్లె, మే 31,ప్రభాతవార్త:
లక్కిరెడ్డిపల్లె ఎక్సైజ్ పరిధిలోని గాలివీడు మండలం గరుగుపల్లె ఏరు నుంచి నూడివీడు ఇసుక తరలిస్తుండగా శుక్రవారం ఇసుక టిప్పర్లు స్వాధీనం చేసుకుని ఎక్సైజ్ సిఐ చంద్రశేఖర్ తెలిపారు ఈ సందర్భంగా ప్రభుత్వ నిబంధనకు వ్యతిరేకంగా టిప్పర్ ద్వారా మధ్య దండలు విస్కులు అక్రమంగా తరలిస్తుండగా విప్పన్న స్వాధీనం చేసుకొని తెలిపారు.స్వాధీనం చేసుకున్న టిప్పర్ను ఇసుకను గాలివీడు పోలీస్ స్టేషన్కు అప్పగించామన్నారు లక్కిరెడ్డిపల్లె ఎక్సైజ్ పరిధిలోని జిల్లా వాతధిక ఆదేశాలకు ప్రతిరోజు దాడులు నిర్వహిస్తున్నామని కొంతమంది ప్రభుత్వ నిబంధన వ్యతిరేకంగా ఇసుకను అక్రమంగా తరలిస్తున్నారని వారి పైన వంకలు,చెరువులు ఏడు ప్రాంతాల్లో ప్రత్యేక నిఘాలు పెట్టి అక్రమ ఇసుకను అరికడుతున్నామన్నారు.ఈ కార్యక్రమంలో ఈ హెచ్సీలు మోహన్ రెడ్డి నాగరాజు ఈసీ నాగేంద్ర ఎక్సైజ్ సిబ్బంది పాల్గొన్నారు.



# దర్గాగా ప్రభుత్వ భూమి కబ్జా
## జాతీయ రహదారి ఆనుకొని ఉండడంతో లక్షల్లో విలువ

సిద్దవటం,మే 31,ప్రభాతవార్త:
మండల పరిధిలోని బొగ్గిడి వారిపల్లె గ్రామపంచాయతీలో జాతీయ రహదారి ఆనుకొని పెద్దపల్లి గ్రామ పొలం సర్వే నెంబర్ 100 నందు సుమారు 2 ఎకరాలకు పైబడి ప్రభుత్వ భూమి ఉంది రెవెన్యూ రికార్డుల ప్రకారం సర్వే నంబర్ 100 లో కొన్ని సబ్ డివిజన్ లాగా చేసి ప్రభుత్వ విస్తీర్ణములను ఏర్పాటు చేయడంపై మర్మమేమిటో రెవెన్యూ అధికారులకు ఎరుక.100 సర్వే నెంబర్లో కొన్ని సబ్ డివిజన్లలో ప్రభుత్వ విస్తీర్ణంలోనే దర్గాగా ప్రభుత్వ స్థలం ఆక్రమణలు చేస్తున్న రెవెన్యూ అధికారులు చోద్యం చూస్తున్నారే తప్ప ప్రభుత్వ ఆస్తులను కాపాడే విషయంలో విఫలమయ్యారయని పలువురు బహిరంగానే తెలుపుతున్నారు జాతీయ రహదారి పక్కనే లక్షలు విలువ చేసే ప్రభుత్వ భూములకు రక్షించాల్సిన అధికారులే పట్టించుకోకుండా ఉండడంతో ఇదే అదునుగా భావించిన ఆక్రమణదారులు ప్రభుత్వ భూములను అందిన కాడికి దోచుకుంటూ ఉన్న తీరుపై సర్వత్ర విమర్శలు వెలువెత్తుతున్నాయి బొగ్గిడి వారిపల్లె గ్రామ సచివాలయానికి కూత వేటు దూరంలో ప్రభుత్వ భూములు కబ్జా జరుగుతుంటే సచివాలయ సిబ్బంది ఏం చేస్తున్నారనే ఆరోపణలు లేకపోలేదు మండల పరిధిలో త్రినిత్యం ఏదో ఒకచోట భూకబ్జాలు జరుగుతూనే ఉన్నాయంటే రెవెన్యూ యంత్రాంగం ఏ స్థాయిలో పనిచేస్తుందో ఇట్లే చెపొచ్చు ఇప్పటికైనా ఉన్నాతిధికారులు స్పందించి ప్రభుత్వ ఆస్తులను కాపాడాల్సిన బాధ్యత ఎంతైనా ఉందని పలువురు కోరుకుంటున్నారు.



# అంగన్వాడీ కేంద్రంలో మహిళల బుతుస్రావంపై అవగాహన

వేంపల్లె, మే 31, ప్రభాతవార్త ః
వేంపల్లె మండలంలోని రామిరెడ్డిపల్లె అంగన్వాడీ కేంద్రంలో బుతుస్రావం సమయంలో పరిశుభ్రత జాగ్రత్తల గురించి కిశోరబాలికలు, తల్లులకు ఐసీడీఎస్ సీడీపీవో సునీత తెలిపారు. అదే విధంగా ఆడపిల్లల ప్రాముఖ్యత, లింగహింస, లింగనిష్పత్తి గురించి తెలిపారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ సూపర్‌వైజరు నాగరత్న, పంచాయతీ కార్యదర్శి లలితమ్మ, సీహెచ్‌వో మహమ్మద్ షకీర్, మాలతి, తదితరులు పాల్గొన్నారు.



# రాష్ట్రంలో ఎన్డీఏ కూటమి అధికారంలోకి రావడం ఖాయం
## టిడిపి జిల్లా అధ్యక్షుడు జగన్మోహన్ రాజు
## బావికాడపల్లె గంగ జాతరలో నేతలు

రాజంపేట అర్బన్, మే 31 ప్రభాతవార్త
రాష్ట్రంలో ఎన్డీఏ కూటమి అధికారం చేపట్టడం ఖాయమని తెలుగుదేశం పార్టీ జిల్లా అధ్యక్షుడు జగన్మోహన్ రాజు ధీమా వ్యక్తం చేశారు. ఆయన పుల్లంపేట మండలం బావికాడపల్లిలో జరిగిన గంగ జాతరకు స్థానిక నేతల ఆహ్వానం మేరకు తెలుగుదేశం పార్టీ నాయకులతో కలిసి పాల్గొన్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ గంగమ్మ ఆశీస్సులు చంద్రబాబుకు కలిగి ఉండాలని,అతి త్వరలోనే ఎన్డీఏ కూటమి ఆధ్వర్యంలో ప్రజా ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయబోతున్నామని ఆయన విశ్వాసం వ్యక్తం చేశారు. గంగ జాతరలో జగన్ రాజుతో పాటు పాల్గొన్న టిడిపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బత్యాల చంగల్ రాయుడు, రైల్వే కోడూరు తెలుగుదేశం పార్టీ నేత కస్తూరి విశ్వనాథ నాయుడు, బిజెపి రాష్ట్ర కార్యదర్శి నాగోత రమేష్ నాయుడు పాల్గొన్నారు. ఈ సందర్భంగా నేతలను గ్రామ పెద్దలు సన్మానించారు.ఈ కార్యక్రమంలో కమ్మ సంఘం జిల్లా అధ్యక్షులు శివ నారాయణ,రాజంపేట,పుల్లంపేట,చిట్వేల్ మండల పార్టీ అధ్యక్షులు గన్నే సుబ్బనరసయ్య,ఆరె సుధాకర్,కస్తూరి కోటేశ్వర చౌదరి,పార్లమెంట్ కార్యనిర్వాహక కార్యదర్శి కోవూరు సుబ్రహ్మణ్యం నాయుడు,చౌదరి,ఓలేటి విశ్వనాథ, ఆరె జనార్ధన్,నాగినేని నవీన్ ,సీనియర్ నాయకులు కోటయ్య నాయుడు, సంజయ్ గాంధీ, ఒంటిమిట్ట శివారెడ్డి,హరినాథ్ రెడ్డి,నందలూరు క్లస్టర్ ఇంచార్జి పసుపులేటిప్రవీణ్,తెలుగుయువతపార్లమెంట్ అధికార ప్రతినిధి సింగన పరుశురాం నాయుడు,తెలుగు యువత పార్లమెంట్ సోషల్ మీడియా కో- ఆర్డినేటర్ సూర్యనారాయణ రాజు,సీనియర్ నాయకులు జీ.వి సుబ్బరాజు,శేషా రెడ్డి,హస్తి రామ్మోహన్ రాజు,తదితరులు పాల్గొన్నారు.



# ఏయస్ఐ సుబ్బారెడ్డి సేవలు మరువరానివి

రాజుపాళెం,మే31,ప్రభాతవార్త.
రాజుపాళెం పోలీసు స్టేషన్‌లో ఏయస్ఐ పనిచేస్తూ శుక్రవారం పదవీవిరమణ పొందిన పుత్తాసుబ్బారెడ్డి సేవలు మరువరానివని పలువురు అభిప్రాయపడ్డారు.పోలీసు ఉద్యోగంనకు వన్నెతెచ్చారని.విధినిర్వహణలో రాజీలేని సేవలు అందించారని సిఐలు రమణారెడ్డి, కృష్ణ రాజునాయక్, యస్ఐ తులసినాగప్రసాద్‌లు కొనియాడారు.37ఏళ్ళ సుధీర్ఘ పోలీసు ఉద్యోగం చేసి నేడు ఏయస్ఐగా పదవీవిరమణ పొందాడని యస్ఐగా కొన్నాళ్ళు అయినా చేయాలనే ఆయన కోరిక తీరలేదని అన్నారు.సహచరులు,ఉన్నతాధికారులు,స్నేహితులు అందరు పాల్గొని ఆయనకుశాలువాలుకప్పి పూలమాలలతో ఘనంగా సన్మానంచేసి శుభాకాంక్షలు తెలిపారు.ఈకార్యరకమంలో సిఐలు రమణారెడ్డి,కృష్ణరాజునాయక్,యుగంధర్,శ్రీకాంత్,యస్ఐలు తులసినాగప్రసాద్,మారుతిప్రసాద్ ష్టేషన్ పోలీసు సిబ్బంది తదిలరులు పాల్గోన్నారు.



# వాసవిమాత అమ్మవారికి వైభవంగా ఒడిబియ్యం వల్లింపు కార్యక్రమం

బద్వేలు అర్బన్ , మే 31 ప్రభాతవార్త :
వైశాఖమాసం సందర్భంగా శుక్రవారం ఒడిబియ్యం వల్లింపు కార్యక్రమం వడ్లపూటి శ్రీనివాసులు, సతీమణి రాజరాజేశ్వరి, రొక్కం దశరథ రామయ్య గారి సతీమణి ప్రద్యుమ్నరాణి,చాటకొండు వెంకట నాగేశ్వరరావు, సతీమని దేవి, అమరా రాంబాబు సతీమణి హరిత, తుమ్మలపెంట సురేష్ సతీమణిజయప్రదా దేవి, మాలేపాటి సుబ్రమణ్యం వీరి సతీమణి నాగలక్ష్మి, చింతకుంట క్రిష్ణమూర్తి సతీమణి ధనలక్ష్మి, సగళా గోవింద స్వామి సతీమణి సుబ్బరత్నమ్మ, పబ్బతి సత్యనారాయణ సతీమణి హైమావతి, కనమర్లపూటి రామచంద్రవరప్రసాద్ సతీమణి శ్రీదేవి , ఒలేటి వెంకటరమణ సతీమణి సుజాత, చిప్పగిరి ఆంజనేయులు సతీమణి వెంకటసుబ్బమ్మచిన్ని సురేష్‌బాబు సతీమణి లక్ష్మి తదితరుల ఆధ్వర్యంలో శ్రీవాసవి కన్యకా పరమేశ్వరి అమ్మవారికి ఒడిబియ్యం వల్లించడం కార్యక్రమాన్ని వైభవంగానిర్వహించారు.శుక్రవారం ఆర్యవైశ్యవర్తకసంఘం అధ్యక్షులు కేవి.సుబ్బారావు, సెక్రటరీ నాగరాజ మరియు కమిటిసభ్యుల ఆద్వర్యంలో వాసవిమాత అమ్మవారికి తెల్లవారుజామున వివిధ రకాల ప్రత్యేక పూజలను వైభవంగా నిర్వహించారు.పలువురు మహిళలు వాసవిమాతను దర్శించుకుని అమ్మవారికి కాయ, కర్పూరం సమర్పించుకున్నారు.



# గ్రామాలపై నిఘా నిబంధనలు అతిక్రమిస్తే కఠిన చర్యలు తప్పవు
## మైదుకూరు అర్బన్ సీఐ ఏపీ మస్తాన్

మైదుకూరు రూరల్,మే 31,ప్రభాతవార్త:
ఎన్నికల కౌంటింగ్ లో భాగంగా ప్రజలు ఎటువంటి అసాంఘిక కార్యక్రమాలకు పాల్పడకుండా నిఘా పెంచిన పోలీస్ అధికారులు ఎన్నికల కౌంటింగ్ నేపథ్యంలో శాంతిభద్రతలకు పరిరక్షణలో భాగంగా పోలీసులు సీరియస్ వార్నింగ్ జూన్ 2 నుంచి జూన్ 7 తేదీ వరకు బహిష్కరణకు నోటీసులు జారీ జూన్ 4వ తేదీ వరకు కఠినమైన కర్ఫ్యూ అమలు జూన్ నెల 6వ తేదీ వరకు మైదుకూరు నియోజకవర్గంలో 144 సెక్షన్ 30 పోలీస్ యాక్ట్ అమల్లో ఉంటాయని హెచ్చరిక జారీచేసిన ఎన్నికల కౌంటింగ్ లో భాగంగా ప్రజలు ఎటువంటి అసాంఘిక కార్యక్రమాలకు పాల్పడకుండా నిఘా పెంచిన పోలీస్ అధికారులు ఎన్నికల కౌంటింగ్ సందర్భంగా జిల్లా ఎస్పీ వెంకటేశు ఆదేశాల మేరకు ఆదేశించిన నిబంధనలు ప్రతి ఒక్కరూ పాటించాలని వాటిని బేఖాతరు చేస్తే కఠిన చర్యలు తప్పవని మైదుకూరు అర్బన్ సి.ఐ మస్తాన్ హెచ్చరించారు.శాంతి భద్రతల పర్యవేక్షణలో భాగంగా మైదుకూరు నియోజకవర్గంలోని పంచాయతీ ప్రాంతాలలో ఉన్న ఉత్సల వరం,లెక్కల వారిపల్లె,నలిపి రెడ్డిపల్లె, గంజికుంట,గంజిగుంట తండా,వనిపెంట వివిధ ప్రాంతాల ప్రజలతో మైదుకూరు అర్బన్ సి.ఐ తమ సిబ్బంది తో కలిసి శుక్రవారం సాయంత్రం పల్లెల్లో ఉన్న ప్రజలతో సమావేశమయ్యారు.ఎన్నికల్లో శాంతీయుతంగా కౌంటింగ్ ముగిసే వరకు ప్రత్యేక పోలీసు నిఘా ఉంటుందని,నలుగురికి మించి గుమికూడరాదనితెలిపారు.ఎలాంటి అల్లర్లు,గొడవలకు పాల్పడరాదని,టపాసులు,ఊరేగింపులు నిర్వహించ రాదని తెలిపారు.విజయోత్సవ ర్యాలీలు,ఊరేగింపులకు సమావేశాలకు అనుమతులు లేవని తెలిపారు.జూన్ నెల 6వ తేదీ వరకు జిల్లా వ్యాప్తంగా 144 సెక్షన్ 30 పోలీస్ యాక్ట్ అమల్లో ఉంటామని ఎన్నికల కౌంటింగ్ నేపథ్యంలో శాంతిభద్రతలకు పరిరక్షణలో భాగంగా పోలీసులు ప్రజలకు సీరియస్ వార్నింగ్ కౌంటింగ్ ముగిసినా,జూన్ 6 వరకు నిబంధనలు లమల్లో వుంటాయని తెలిపారు.ఎంతటివారైనా నిబంధనలు ఉల్లంఘిస్తే చట్టపరమైన కఠిన చర్యలు తప్పవని ఆయన ఈ సందర్భంగా హెచ్చరించారు...ఈ కార్యక్రమంలో పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.



# రఘురామరాజుతో బీటెక్ రవి భేటీ

పులివెందుల రూరల్, మే 31, ప్రభాతవార్త ః
నరసాపురం ఎంపీ, ఉండి నియోజకవర్గ కూటమి ఎమ్మెల్యే అభ్యర్థి రఘురామరాజును పులివెందుల నియోజకవర్గ కూటమి ఎమ్మెల్యే అభ్యర్థి బీటెక్ రవి మర్యాదపూర్వకంగా కలిశారు. ఇందులో భాగంగా శుక్రవారం హైదరాబాదులోని రఘురామరాజు ఇంటిలో బీటెక్ రవి, లింగాల మండల టీడీపీ సీనియర్ నాయకుడు దేవిరెడ్డి సంజీవరెడ్డిలు కలిసి పలు విషయాలపై చర్చించారు. ఈ సందర్భంగా బీటెక్ రవి మాట్లాడుతూ ఐదేళ్ల జగన్ పాలనలో వ్యవస్థలన్నీ భ్రష్టు పట్టాయని, అభివృద్ధి ఆమడ దూరంలో కూడా కనిపించడం లేదన్నారు. వీటన్నింటినీ ప్రజలు గమనించి ఓటు ద్వారా వైఎస్ఆర్‌సీపీ ప్రభుత్వంపై తమ వ్యతిరేకతను తెలియజేయడం జరిగిందని, రాష్ట్రంలో ఏర్పాటు కానున్నది కూటమి ప్రభుత్వమేనని ఆయన దీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.



# జాబ్ మేళాకు విశేష స్పందన

రైల్వే కోడూరు మే 31 ప్రభాతవార్త...
రైల్వే కోడూరు పట్టణంలోని శ్రీ సాయి డిగ్రీ కళాశాలలో శుక్రవారం నిర్వహించిన మ్యాజిక్ బస్సు ఇండియా ఫౌండేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన జాబ్ మేళా కార్యక్రమానికి విశేష స్పందన లభించిందని ప్రిన్సిపాల్ ముత్యాల పెంచలయ్య తెలిపారు. ఈ సందర్భంగా ఎంపికైన అభ్యర్థులకు ధ్రువ పత్రాలను అందజేశారు. ఈ సందర్భంగా ముత్యాల పెంచలయ్య మాట్లాడుతూ కళాశాలలో 72 మంది నిరుద్యోగులు హాజరుకాగా అందులో 30 మంది ఎంపికైనట్లు ఆయన తెలిపారు. ఇటీవల కాలంలో సాయి డిగ్రీ కళాశాల నందు క్యాంపస్ ద్వారా ఉద్యోగుల మేళా ద్వారా ఎంతోమంది తమ భవిష్యత్తుకు బంగారు బాటలు వేసుకుంటున్నారని అన్నారు. స్వశక్తితో ఉన్నత స్థాయి కి చేరుకో వచ్చని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమం కెరీర్ స్కూల్, ఆశించర్ ద్వారా ఎంపిక కార్యక్రమాన్ని నిర్వహించామని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో కళాశాల డైరెక్టర్ శ్రీనివాసులు, కళాకాల సిబ్బంది పాల్గొన్నారు.




# "పురుషుల కేంద్రకారాగారము కడప, మహిళ కేంద్ర కారాగారము, కడప మరియు రాయచోటి సబ్ జైలు తనిఖీ

గౌరవ జాతీయ న్యాయసవాధికార సంస్థ న్యూఢిల్లీ మరియు గౌరవ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర న్యాయ సేవాధికార సంస్థ, అమరావతి సూచనల మేరకు జిల్లా న్యాయ సేవాధికార సంస్థ, కడప వారు "పురుషుల కేంద్రకారాగారము కడప, మహిళ కేంద్ర కారాగారము కడప మరియు రాయచోటి సబ్ జైలును విజిట్ చేయడం జరిగినది. ఈ సందర్భంగా జైలు పరిసరాలను, వసతి గదులను, వంటగదిని, టాయిలెట్స్ లను, రిజిస్టర్లను పరిశీలించడం జరిగినది. ఖైదీలకు అందుతున్న సదుపాయాలను అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో "పురుషుల కేంద్రకారాగారము, మహిళ కేంద్ర కారాగారము మరియు రాయచోటి సబ్ జైలు సూపర్ సూపరింటెండెంట్ లు మరియు ఖైదీలు పాల్గొన్నారు.